RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నిజన్
18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:23 MONDAY ,MAY 25,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :23 సోమవారం , మే 25, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## జూన్ 2 నుంచి 'ఇందిరమ్మ భీమా'

## పేదరికం పై కాంగ్రెస్ సమరం



- రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల భీమా రక్షణ
- మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు
- సన్న బియ్యం,ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లతో ప్రజా సంక్షేమమే లక్ష్యం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, నిరుపేదల ముంగిటకే సంక్షేమ ఫలాలను చేరవేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టంగా ప్రకటించారు.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కానుకగా జూన్ 2న రాష్ట్రవ్యాప్తంగా చారిత్రాత్మక 'ఇందిరమ్మ భీమా' పథకాన్ని ప్రారంభించబోతున్నట్లు ఆయన ప్రకటించారు. కులమతాలకు అతీతంగా,పేద ధనిక భేదం లేకుండా రాష్ట్రంలోని కోటీ 15 లక్షల కుటుంబాలకు ఈ భీమా రక్షణ కవచంలా నిలుస్తుందని ఉప ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. - మిగతా2లో

## జొన్న, మొక్కజొన్న రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణలోని అన్నదాతలకు రేవంత్‌రెడ్డి సర్కార్ తీపి కబురు అందించింది. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు భారీగా నిధులను కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వివరాలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొక్కజొన్న కొనుగోలుకు రూ.1,800 కోట్లు, జొన్న కొనుగోలుకు రూ.1,100 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. మొక్కజొన్న సేకరించాలని తాము కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని, అందుకే రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా - మిగతా2లో

## భారత్‌ను తగులబెట్టేందుకు ఇండియా కూటమి కుట్ర.. పీయూష్ గోయల్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, విపక్ష పార్టీల పై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ఆదివారం నాడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశాన్ని అస్థిరపరచేందుకు వీరంతా కుట్రపన్నుతున్నారని, హింసను రెచ్చగొడుతున్నారని అన్నారు. పాలకపక్షాన్ని ఎన్నికల ప్రక్రియ ద్వారా ఎదుర్కోవడంలో విఫలం కావడంతో ఉద్దేశపూర్వకంగా దేశంలో - మిగతా2లో



## అసలైన బిన్ లాడెన్ నేనే.. వైట్‌హౌస్ కాల్పుల ఘటన నిందితుడి పోస్టు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

అమెరికా అధ్యక్ష భవనం శ్వేత సౌధం వద్ద ఆదివారం కాల్పులకు తెగబడ్డ నిందితుడు నసీర్ బెస్ట్ అధ్యక్షుడు ట్రంప్‌ను టార్గెట్ చేస్తూ ఆన్‌లైన్‌లో పలు పోస్టులు పెట్టినట్టు అధికారులు గుర్తించారు. అధ్యక్షుడికి హాని తలపెడతానంటూ అతడు ఈ పోస్టులను పెట్టినట్టు దర్యాప్తు లో తాజాగా వెలుగులోకి వచ్చింది. - మిగతా2లో



## కేసీఆర్ మోసం చేశాడు.. మేం న్యాయం చేస్తాం



- పాలమూరు ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తి చేస్తాం
- ఎమ్మెల్యే శంకర్ కృషితోనే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కు నిధులు
- భూసేకరణ వెంటనే మొదలవుతుంది
- గత ప్రభుత్వం పూర్తిగా ద్రోహం చేసింది

## భూముల 'విలువల' పెంపునకు సర్వం సిద్ధం

- రీజినల్ రింగ్ రోడ్డుకు అనుసంధానమై ఉన్న షాద్‌నగర్ లో పెంపునకు ప్రతిపాదన
- అత్యధిక ప్రాంతాల్లో 25శాతం పెరిగే అవకాశం
- కొన్ని ప్రాంతాల్లో 50-75శాతం వరకు.. అక్కడక్కడా వంద శాతం పెంపు



2

## రాష్ట్రంలో అన్ని జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం





2

## తెలంగాణలో మారుతున్న వాతావరణం

### మూడు రోజుల పాటు వర్షాలు, ఈదురు గాలులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు క్రమంగా మారుతున్నాయి. ఒకవైపు ఎండలు కొనసాగుతుండగా మరోవైపు నైరుతి రుతుపవనాలు చురుకుగా ముందుకు సాగుతున్నాయి.దీంతో రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు, ఉరుములు, ఈదురు గాలులు నమోదయ్యే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. - మిగతా2లో



## ప్రొఫెసర్ నాగేశ్వర్ పై కేసులు తక్షణమే ఎత్తివేయండి: ఏపీ ప్రభుత్వానికి హరీశ్ రావు విజ్ఞప్తి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కూటమి ప్రభుత్వంపై ప్రముఖ రాజనీతి విశ్లేషకుడు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర రాజకీయ దుమారం రేపిన సంగతి తెలిసిందే. వైసీపీ అధినేత జగన్‌ను అరెస్ట్ చేయాలంటూ పవన్ కల్యాణ్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరినట్టు జగన్ - మిగతా2లో



## జొన్న, మొక్కజొన్న రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

ముందుకొచ్చిందని మంత్రి స్పష్టం చేశారు. భారీ దిగుబడుల నేపథ్యంలో రైతులను కాపాడాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తుమ్మల పేర్కొన్నారు. మొక్కజొన్న సేకరణకు ఇదివరకే రూ.4,000 కోట్లు విడుదల చేయగా, తాజా కేటాయింపులతో కలిపి ఆ మొత్తం రూ.5,800 కోట్లకు చేరిందన్నారు. జిల్లాల వారీగా ఈ పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీనితో పాటు పొద్దుతిరుగుడు రైతులను కూడా ఆదుకుంటామని, 25 శాతానికి మించి ఆ పంటను కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు.

## అసలైన బిన్ లాడెన్ నేనే.. వైట్‌హౌస్ కాల్పుల ఘటన నిందితుడి పోస్టు

-మొదటిపేజీ తరువాయి

తానే అసలైన బిన్ లాడెన్ అని కొన్ని పోస్టుల్లో నిందితుడు పేర్కొన్నాడు. నిందితుడి అనుమానాస్పద వైఖరి సీక్రెట్ సర్వీసు ఏజెంట్స్ దృష్టికి వచ్చినప్పటికీ అతడు హింసకు దిగవచ్చన్న ఆధారాలు మాత్రం అప్పట్లో లభించలేదని సమాచారం. ఒక సందర్భంలో అధికారులకు చిక్కిన అతడు తాను క్రీస్తు అవతారాన్ని అని కూడా చెప్పుకున్నట్టు తెలిసింది. అతడికి మానసిక ఆరోగ్య సమస్యలు ఉన్నట్టు తెలిసింది. గతేడాది జూన్‌లో నిందితుడు వైట్‌హౌస్‌కు వెళ్లే ఒక మార్గాన్ని బ్లాక్ చేసేందుకు ప్రయత్నించగా అధికారులు అతడిని సైకియాట్రీ ఆసుపత్రికి తరలించాల్సి వచ్చింది. ఆ తరువాతి నెలలోనే అతడు వైట్‌హౌస్ కాంప్లెక్స్ డ్రైవ్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించి మళ్లీ అధికారులకు దొరికిపోయాడు. ఇక తాజా ఘటనలో బెస్ట్ శ్వేతసౌధం సమీపంలోని ఒక చెకింగ్ పాయింట్ వద్ద తన బ్యాగులోని గన్నును తీసి కాల్పులకు దిగిన విషయం తెలిసిందే. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది అతడిని మట్టుపెట్టారు. ఘటన సమయంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శ్వేతసౌధంలోనే ఉన్నారు. దీంతో, అక్కడి భద్రతపై ఆందోళన పెరిగింది.

## భారత్‌ను తగులబెట్టేందుకు ఇండియా కూటమి కుట్ర.. పీయూష్ గోయల్

-మొదటిపేజీ తరువాయి

అశాంతి సృష్టించేందుకు కుట్ర పన్నుతున్నారని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన ఆరోపించారు. 'దేశాన్ని అస్థిరపరచేందుకు కాంగ్రెస్, విపక్ష పార్టీలు కుట్ర పన్నుతున్నాయి. దేశాన్ని అస్థిర పరచాలని ఈ టూల్‌కిట్ గ్యాంగ్ కలలు కంటోంది. రాహుల్ గాంధీ ప్రకటన ఆషామాషీగా చేసినది కాదు. దేశంలో అరాచకం వ్యాప్తి చేసేందుకు జరుగుతున్న కుట్రలో భాగం. రాజకీయ నిరాశానిస్పృహలే ఇందుకు కారణం. డైనమిక్ ప్రధాని నరేంద్ర మోదీని ప్రజల గుండెల్లోంచి వేరుచేయలేమని, ప్రత్యక్ష ప్రజాస్వామ్య పోరులో ఓడించలేమని రాహుల్ గాంధీ అండ్ కంపెనీకి బాగా తెలుసు. దీంతో ఇప్పుడు దేశంలో హింసను రెచ్చగొట్టాలని కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ విదేశాల్లో దేశ సార్వభౌమాధికారాన్ని, రాజ్యాంగ వ్యవస్థలను బలహీనపరుస్తోంది. భారత్‌పై గతంలో ఎన్నడూ లేనంత విద్వేషాన్ని వాళ్లు పెంచుకున్నారు. దేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశీ శక్తుల జోక్యాన్ని కోరుతూ విదేశాలకు వెళ్తున్నారు. కాంగ్రెస్ నిజమైన ఉద్దేశం ఏమిటో రాహుల్ మాటలే చెబుతున్నాయి' అని గోయల్ ఆరోపించారు. దేశ ప్రజల రాజకీయ స్పృహపై తమకు పూర్తి విశ్వాసముం దని, ఇండియా కూటమి పన్నాగాలను మరోసారి ప్రజలు తిప్పికొట్టాలని పీయూష్ గోయల్ కోరారు. ఈ దేశ ప్రజలు తెలివైన వారని, రాహుల్ గాంధీ, విపక్షాలు, టూల్‌కిట్ గ్యాంగ్ దేశానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న విషయం వారికి బాగా తెలుసునని అన్నారు. ఇండియాను తగులబట్టాయని కలలుగంటున్న ఇండియా కూటమి కుట్రలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరని అన్నారు.

## ప్రొఫెసర్ నాగేశ్వర్ పై కేసులు తక్షణమే ఎత్తివేయండి: ఏపీ ప్రభుత్వానికి హరీశ్ రావు విజ్ఞప్తి

-మొదటిపేజీ తరువాయి

పవన్ కు అమిత్ షా చెప్పినట్టు ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన కామెంట్స్‌ను జనసేన పార్టీ తీవ్రంగా తప్పుబట్టింది. ఆయన వైసీపీకి తొత్తుగా మారి అవాస్తవాలు మాట్లాడుతున్నారంటూ సోషల్ మీడియాలో జనసైనికులు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించడమే కాకుండా, ఏపీలోని పలు పోలీస్ స్టేషన్లలో ఆయనపై ఫిర్యాదులు చేయడంతో కేసులు కూడా నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో, తీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్న ప్రొఫెసర్ నాగేశ్వర్, తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు బేషరతుగా ప్రకటించారు. అయినప్పటికీ ఆయనపై నమోదైన కేసులను ఏపీ పోలీసులు ఇంకా కొనసాగిస్తుండడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై తాజాగా తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు స్పందించారు. ఎక్స్ వేదికగా ఆయన ఏపీ ప్రభుత్వ తీరును తప్పుబడుతూ ఒక పోస్ట్ చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ తన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకున్నట్లు ప్రకటించిన తర్వాత కూడా, కక్షపూరిత ధోరణితో ఆయనపై కేసులు నమోదు చేసి వేధించడం ఎంతమాత్రం సరికాదని హరీశ్‌రావు హితవు పలికారు. భావప్రకటనా స్వేచ్ఛను గౌరవించాలని, ప్రొఫెసర్‌పై పెట్టిన అన్ని కేసులను ఏపీ ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హరీశ్ రావు చేసిన ఈ ట్వీట్‌పై ఏపీ ప్రభుత్వం, జనసేన శ్రేణులు ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి.

# జూన్ 2 నుంచి 'ఇందిరమ్మ భీమా'

-మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వ హయాంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలు కనీసం లక్ష రూపాయల సాయం కోసం చెప్పులరిగేలా తిరిగినా ఫలితం లేకపోయిందని భట్టి విమర్శించారు. అటువంటి దుస్థితి పునరావృతం కాకూడదనే ఉద్దేశంతోనే, ప్రమాదవశాత్తు కుటుంబ యజమానిని కోల్పోయిన ప్రతి ఇంటికీ రూ.5 లక్షల భీమా వర్తింపజేయాలని ప్రాజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. దీనికి సంబంధించి అధికారులు త్వరలోనే ప్రతి ఇంటికీ వచ్చి వివరాలు సేకరిస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు.

**వ్యాపార వేత్తలుగా మహిళలు- లక్ష కోట్లకు వడ్డీలేని రుణాలు**

మహిళలను కేవలం లబ్ధిదారులుగా కాకుండా, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అందులో భాగంగా మే 27వ మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం రాజుపాలెం గ్రామంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు కేటాయించే పథకాన్ని ప్రారంభించనున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. మహిళా సంఘాలకు ఏటా రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అవసరమైతే దీనిని రూ.లక్ష కోట్లకు పెంచుతామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని తెలిపారు. త్వరలోనే మహిళా వ్యాపారవేత్తల కోసం ప్రత్యేకంగా 550 ఆర్టీసీ బస్సులను కేటాయించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

**గ్రామాల్లో 'సన్నబియ్యం' పండుగ**

మార్కెట్లో కిలో రూ.50-55 పలుకుతున్న మేలు రకం సన్న బియ్యాన్ని రాష్ట్రంలోని కోటి 6 లక్షల కుటుంబాలకు ఉచితంగా అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని సగర్వంగా ఉప ముఖ్యమంత్రి ప్రకటించారు. ప్రతి మనిషికి 6 కేజీల చొప్పున నేరుగా పేదల ఇళ్లకే సన్న బియ్యాన్ని పంపిస్తామని చెప్పారు.

**గృహజ్యోతితో 53 లక్షల కుటుంబాలకు లబ్ది**

రాష్ట్ర వ్యాప్తంగా గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తుండటం వల్ల రాష్ట్రంలోని 53 లక్షల కుటుంబాలకు కరెంటు బిల్లుల భారం తప్పిందని అన్నారు. అనేక గ్రామాల్లో 95 శాతం ప్రజలు 'జీరో' బిల్లులు పొందుతున్నారని ఆయన వివరించారు.

**సొంతింటి కల సాకారం**

గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను వంచించిందని భట్టి ఆరోపించారు. తమ ప్రభుత్వం ప్రతి పేదవానికి ఇల్లు నిర్మించుకోవడానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందజేస్తోందన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. నిన్నటి క్యాబినెట్ సమావేశంలో మరో 2 లక్షల ఇళ్లను అదనంగా మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు. గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్య లక్ష్యమని అని చెప్పారు. ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాక కార్యకర్తలే దగ్గరుండి గృహప్రవేశాలు చేయించాలని సూచించారు.

# కేసీఆర్ మోసం చేశాడు..మేం న్యాయం చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

పాలమూరు ప్రాజెక్టు పేరు చెప్పి రెండుసార్లు ఘనవిజయం సాధించి తరువాత మాట తప్పి కేసీఆర్ పాలమూరు ప్రజలకు ద్రోహం చేశాడు.కానీ,పాలమూరు బిడ్డగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరుకు న్యాయం చేస్తాడు. పాలమూరు ప్రాజెక్టును వెంటనే పూర్తి చేస్తాం,లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కలను సాకారం చేస్తాం అని రాష్ట్ర క్రీడలు,పాడి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ను పూర్తి చేయకపోతే ఏ నాయకుడైనా జీవితంలో ఏదో ఒకటి కోల్పోయినట్లే అని స్పష్టం చేశారు. కెసిఆర్ కు అడ్రస్ లేకపోయినా పాలమూరు జిల్లాలో ప్రాజెక్టు పూర్తి చేస్తాడని నమ్మి గెలిపించారని,కానీ,కేవలం తమ అవినీతి కోసం ఈ ప్రాజెక్టును వాడుతున్నారని ఆరోపించారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 21 స్టేజీలు నీళ్లు దిగుమతి చేసుకుంటామంటూ కేవలం 18 స్టేజీలకు పరిమితం చేశారని,58 వేల కోట్లు మంజూరు అయితే కేవలం 28 వేల కోట్లు మాత్రమే ఈ ప్రాజెక్టు కోసం ఖర్చు చేశారని విమర్శించారు. ప్రజా సంక్షేమం విషయంలో ఎవరు తప్పు చేసినా ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రజలపై ఉంటుందని,చివరికి తాము తప్పు చేసిన ప్రశ్నించాలని గుర్తు చేశారు. పాలమూరు ప్రాజెక్టు విషయంలో శంకర్ తో కలిసి సీఎంను కలవడం, మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిని కలవడం,అనుకున్నది సాధించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. బోర్లు వేసిన చుక్క నీరు రాని స్థితిలో ఉన్న పాలమూరుకు ప్రాజెక్టు అవసరం ఎంతగానో ఉందని అన్నారు. ప్రస్తుతం రంగారెడ్డి,మహబూబ్ నగర్ జిల్లాలలో కలెక్టరేట్లలో సమావేశాల అనంతరం చర్చించి ప్రాజెక్టు విషయంలో ముందడుగు వేస్తామని స్పష్టం చేశారు. భూసేకరణ నిర్వహించి పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేస్తామని అన్నారు. ఈ విషయంలో వీర్లపల్లి శంకర్ పట్టుదలతో ఉన్నాడని,సీఎం కూడా దీనిని వదిలిపెట్టడని ఆయన స్పష్టం చేశారు. పర్యావరణ అనుమతి లేకుండా,భూసేకరణ లేకుండా ఇష్టారాజ్యంగా పనులు చేపట్టి నిధులు దుర్వినియోగం చేశారని గత ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కాలేశ్వరం కోట్లు ఖర్చుపెట్టిన గత ప్రభుత్వం పాలమూరును ఎందుకు విస్మరించిందో యువత ప్రశ్నించి తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.

# భూముల 'విలువల' పెంపునకు సర్వం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

వ్యవసాయ భూముల విషయంలో బహిరంగ మార్కెట్ విలువకు, రిజిస్ట్రేషన్ శాఖ నిర్ణయించిన విలువకు మధ్య భారీగా వ్యత్యాసం ఉంది. ఈ నేపథ్యంలో పరిశ్రమలు, ప్రధాన రహదారులను ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్న బహిరంగ మార్కెట్ విలువను పరిగణలోకి తీసుకుని,రిజిస్ట్రేషన్ విలువలను నిర్ణయిస్తున్నారు. అయితే దీనిపై ఇంకా పూర్తి స్పష్టత రాలేదు. అదనపు కలెక్టర్ల (రెవెన్యూ) పర్యవేక్షణలో ఈ కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే తహశీల్దార్లు ఆయా మండలాల పరిధిలో భూముల విలువల్లో ఎంత అంతరం ఉందనే సమాచారాన్ని అదనపు కలెక్టర్లకు అందజేశారు. సోమవారం జరిగే సమావేశంలో జిల్లాల స్థాయిలో తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. ఔటర్ రింగు రోడ్డు అవతల ఉన్న ప్రాంతాల్లో వ్యవసాయ భూముల విలువలను వంద శాతం మించి పెంచాలని కొందరు తహశీల్దార్లు ప్రతిపాదించారు. రీజినల్ రింగ్ రోడ్డుకు అనుసంధానమై ఉన్న చౌటుప్పల్,యాదాద్రి,షాద్‌నగర్, కడ్తాల్, సదాశివపేట, మహేశ్వరం, తుక్కుగూడ,ఆదిభట్ల,దుండిగల్ తదితర ప్రాంతాల్లో ఈ పెంపును ప్రతిపాదించినట్లు సమాచారం. భానూరు,పటాన్‌చెరు ప్రాంతాలు పారిశ్రామిక బెల్ట్ నుంచి రెసిడెన్షియల్ బెల్ట్‌గా మారుతున్నాయి. ఈ ప్రాంతాల్లో భూముల విలువలను వాస్తవ పరిస్థితులకు దగ్గరగా పెంచేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిసింది. మోకిల, శంకరపల్లి వంటి ప్రాంతాల్లో విల్లా ప్రాజెక్టులు,గేటెడ్ కమ్యునిటీల అభివృద్ధి ఎక్కువ ఉంది. ఇక్కడ వంద శాతం పెంపునకు అవకాశం ఉంది. మరోవైపు,ఇప్పటికే వ్యవసాయ భూముల విలువలు అధికంగా ఉన్న కొన్ని ప్రాంతాల్లో పాత విలువలను కొనసాగించేలా పెంపు నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు తెలిసింది. ఉదాహరణకు బేగంపేట మండలంలో వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ విలువ ప్రకారమే ఎకరా రూ.30 కోట్లకు పైగా ఉంది. ఇలాంటి చోట్ల 5-10 శాతం లోపు పెంచనున్నట్లు తెలుస్తోంది.

## తెలంగాణలో మారుతున్న వాతావరణం

-మొదటిపేజీ తరువాయి

వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం..నైరుతి రుతుపవనాలు ఆగ్నేయ అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలు, కొమరిన్ ప్రాంతం,నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతం,అండమాన్ సముద్రంలోని మిగిలిన ప్రాంతాలు, తూర్పు-మధ్య బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాల వైపు మరింత ముందుకు సాగే పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. ఇక మరోవైపు దక్షిణ బీహార్ పరిసర ప్రాంతాల నుంచి జార్ఖండ్,ఒడిశా మీదుగా ఉత్తర కోస్తా ఆంధ్ర తీరం వరకు ఉత్తర-దక్షిణ ద్రోణి కొనసాగుతోంది. ఇది సగటు సముద్ర మట్టానికి సుమారు 1.5 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రభావంతో తెలంగాణలో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు.

**మూడు రోజుల వాతావరణ సూచన**

ఆదివారం,సోమవారం,మంగళవారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.ముఖ్యంగా సాయంత్రం మరియు రాత్రి వేళల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపింది. అదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది.వర్షాల ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలికంగా ఉష్ణోగ్రతలు తగ్గినా.. రాష్ట్రవ్యాప్తంగా గరిష్ట ఉష్ణోగ్రతలు మాత్రం ఇంచుమించు ప్రస్తుత స్థాయిలోనే కొనసాగే అవకాశముందని పేర్కొంది.

**కొన్ని జిల్లాలకు వడగాల్పుల హెచ్చరిక**

వర్షాల సూచనలు ఉన్నప్పటికీ.. రాష్ట్రంలోని కొన్ని ఉత్తర,తూర్పు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## రాష్ట్రంలో అన్ని జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తాజా కేబినెట్ సమావేశంలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే పలు నిర్ణయాలకు ఆమోదం లభించింది. విద్యార్థుల పోషకాహారం నుంచి పేదలకు గృహాలు, పరిశ్రమల పెట్టుబడుల నుంచి విద్యుత్ రంగ అభివృద్ధి వరకు పలు అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి దిశగా ఈ నిర్ణయాలు కీలకంగా మారనున్నాయని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మంత్రులు వెల్లడించారు. తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో రాష్ట్రంలోని అన్ని జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న ఆహార కార్యక్రమాలను మరింత విస్తరిస్తూ, జూనియర్ కళాశాల విద్యార్థులను కూడా ఈ పరిధిలోకి తీసుకురానున్నారు. దీనితో పాటు విద్యార్థులకు ఉదయం అల్పాహారం, పాలు అందించే అంశంపై కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడం, చదువుపై మరింత ఆసక్తి పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా భావిస్తున్నారు. అలాగే డీసీఎంఎస్‌లను మార్క్ ఫెడ్‌లో విలీనం చేయడం, తెలంగాణ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌ను సంబంధిత సంస్థలో విలీనం చేసే అంశాలకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపినట్లు సమాచారం. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన భూసేకరణ, పునరావాసం, మౌలిక వసతుల కల్పన కోసం రూ.587 కోట్ల కేటాయింపుకు కూడా ఆమోదం లభించింది.

# విద్యా కమిషన్ నివేదికను పక్కన పెట్టారా..?

**-ఆకునూరి మురళి రాజీనామాతో ప్రభుత్వంపై విమర్శలు**
**-ముఖ్యమంత్రి నైతిక బాధ్యత వహించాలని బీసీ సంఘంనాయకుడు భూపతి శ్రీనివాసరావు డిమాండ్**

కొత్తగూడెం, ఆర్ సి మే 24(తెలంగాణ పత్రిక)

రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమగ్ర మార్పుల కోసం ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి విద్యా కమిషన్ నివేదికను ప్రభుత్వం పక్కన పెట్టిందనే విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి రాజీనామా చేయడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా రంగంలో సంస్కరణలు తీసుకురావాలనే ఉద్దేశంతో రాష్ట్రస్థాయి విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కమిషన్ చైర్మన్‌గా విద్యావేత్త ఆకునూరి మురళిని నియమించి, ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విద్యా విధానాలను అధ్యయనం చేసి తెలంగాణకు అనుకూలమైన మార్పులను సూచించాల్సిందిగా బాధ్యతలు అప్పగించింది. కమిషన్ పలు రాష్ట్రాలను సందర్శించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించినట్లు సమాచారం. అయితే కమిషన్ సమర్పించిన నివేదికను ప్రభుత్వం అమలు చేయకపోవడంతో పాటు అందులోని కీలక సూచనలను పక్కన పెట్టిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆకునూరి మురళి తన పదవికి రాజీనామా చేయడం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ అంశంపై స్పందించిన బీసీ సంఘం నాయకుడు భూపతి శ్రీనివాసరావు నాయుడు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.




రాష్ట్ర విద్యా కమిషన్ ఏర్పాటు కేవలం ప్రచారానికే పరిమితమైందని, కమిషన్ చైర్మన్ సూచనలకు ప్రాధాన్యం ఇవ్వకుండా అవమానకర పరిస్థితులు సృష్టించారని ఆరోపించారు. అనేక రాష్ట్రాలు సందర్శించి సమగ్ర అధ్యయనం చేసి ఇచ్చిన నివేదికను బుట్టదాఖలు చేశారని విమర్శించారు. విద్యా వ్యవస్థలో మార్పుల కోసం నిపుణుల అభిప్రాయాలను స్వీకరించాల్సిన ప్రభుత్వం వాటిని నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఖరి కారణంగానే ఆకునూరి మురళి రాజీనామా చేయాల్సి వచ్చిందని, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు కమిషన్‌లు ఏర్పాటు చేయడమే కాకుండా వాటి నివేదికలను అమలు చేసే చిత్తశుద్ధి కూడా చూపాలని భూపతి శ్రీనివాసరావు నాయుడు అన్నారు. విద్యా రంగంపై నిర్లక్ష్యం భవిష్యత్ తరాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం కమిషన్ నివేదికను ప్రజలకు వెల్లడించి అమలు దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇక ఈ అంశంపై రాజకీయ వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తుండగా, అధికార వర్గాలు మాత్రం విద్యా రంగంలో ఇప్పటికే పలు సంస్కరణలు చేపడుతున్నామని పేర్కొంటున్నాయి. అయినప్పటికీ విద్యా కమిషన్ చైర్మన్ రాజీనామా వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో మరింత చర్చకు దారితీసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# “విచ్చలవిడిగా బెల్ట్ షాపులు.. మహిళల భద్రత ఎక్కడ..?”

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 24 మే (తెలంగాణ పత్రిక)

రాష్ట్రంలో ఎక్కడ చూసినా కుప్పలు తెప్పలుగా బెల్ట్ షాపులు దర్శనమిస్తుండటం సమాజానికి ఆందోళన కలిగించే అంశంగా మారింది. ఒకప్పుడు రహస్యంగా నడిచిన అక్రమ మద్యం దుకాణాలు ఇప్పుడు గ్రామాలు,కాలనీలు, ప్రధాన వీధుల్లో బహిరంగంగానే కొనసాగుతున్నాయి. ప్రభుత్వాల నిర్లక్ష్యం, ఆదాయ ఆశల కారణంగా మద్యం విక్రయాలు నియంత్రణ తప్పుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మద్యం వ్యసనం వల్ల కుటుంబ వ్యవస్థ కూలిపోతోంది. తాగుడుకు బానిసైన వ్యక్తులు కుటుంబ బాధ్యతలు మరిచి హింసాత్మకంగా మారుతున్నారు. మహిళలపై దాడులు, ఇంటి గొడవలు, పిల్లల భవిష్యత్తు నాశనం కావడం వంటి ఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా యువత మద్యం బారిన పడటం మరింత ప్రమాదకరంగా మారింది.అత్యంత బాధాకరమైన విషయం మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారడం. మద్యం మత్తులో వీధుల్లో తిరిగే వ్యక్తుల కారణంగా ఆడపిల్లలు భయంతో బయటకు రావాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇప్పుడు తల్లులకే రక్షణ లేకుండా పోతుందనే ఆవేదన ప్రజల్లో వ్యక్తమవుతోంది. సమాజంలో అసభ్యత, అశాంతి పెరగడానికి విచ్చలవిడిగా నడుస్తున్న బెల్ట్ షాపులే ప్రధాన కారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు.




అధికారంలోకి రాకముందు మద్య నియంత్రణపై హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు, ఇప్పుడు బెల్ట్ షాపుల నియంత్రణలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల ఆరోగ్యం, భద్రత కంటే ప్రభుత్వాలకు ఆదాయమే ముఖ్యమైందా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అక్రమ బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మద్యం నియంత్రణపై కఠిన చర్యలు తీసుకొని మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు. డబ్బుల కోసం ప్రజల జీవితాలను తాకట్టు పెట్టొద్దని, సమాజ భవిష్యత్తును కాపాడాలని ప్రజలు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.

# జీ తెలుగు’ వేదికపై ఐదేళ్ల పాప అద్భుత ప్రతిభ

**-‘జీ తెలుగు’ డ్రామా జూనియర్స్ సీజన్-9 క చేరుపల్లి చిన్నారి ‘శ్రీవియా’ ఎంపిక!**

మంగపేట, మే 24:(తెలంగాణ పత్రిక)

అంకితభావం, ప్రతిభ ఉంటే గుర్తింపునకు పేదరికం గానీ, మారుమూల గ్రామం గానీ అడ్డుకాదని ములుగు జిల్లాకు చెందిన ఒక చిన్నారి నిరూపించింది. మారుమూల పల్లెటూరు నుండి తన అద్భుత నటనతో ప్రముఖ తెలుగు వినోద ఛానల్ ‘జీ తెలుగు’ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పాపులర్ రియాలిటీ షో “డ్రామా జూనియర్స్ సీజన్ 9” కి ములుగు జిల్లా మంగపేట మండలం చేరుపల్లి గ్రామానికి చెందిన చిన్నారి యంపెల్లి శ్రీవియా ఎంపికైంది. ఈ ఘనతతో ములుగు జిల్లా పేరు ఒక్కసారిగా బుల్లితెరపై మారుమోగిపోయింది.

**-మెగా లాంచ్ ఎపిసోడ్‌లో అదరగొట్టిన యూకేజీ చిన్నారి:**


ప్రస్తుతం యూకేజీ చదువుతున్న చిన్నారి శ్రీవియాకు చిన్నతనం నుంచే నటనపై ఉన్న ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు ఆమెను ప్రోత్సహించారు. ఇటీవల అత్యంత వైభవంగా నిర్వహించిన మెగా లాంచ్ ఎపిసోడ్‌లో చిన్నారి శ్రీవియా స్టేజ్ పైన అడుగుపెట్టి.. తన అద్భుతమైన నటన, డైలాగ్ డెలివరీ, ముఖ కవళికలతో షో నిర్వాహకులను, జడ్జీలను, ప్రేక్షకులను ఎంతగానో మెప్పించింది. ‘వైట్ గోల్డ్’ మరియు ‘ఓరియో’ సంస్థల సంయుక్త భాగస్వామ్యంతో ప్రసారమయ్యే ఈ భారీ వేదికపై, రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన వేలాది మంది పోటీదారులను దాటుకుని ఈ అరుదైన అవకాశాన్ని దక్కించుకోవడం విశేషం.

**-తల్లిదండ్రుల ప్రోత్సాహమే కారణం:**

చిన్నారి శ్రీవియా తల్లిదండ్రులు యంపెల్లి సురేష్ – యంపెల్లి పుష్పలత లు తమ కుమార్తె లోని కళా ప్రతిభను గుర్తించి, ప్రతి అడుగులోనూ ప్రోత్సహిస్తూ వచ్చారు. ఒక చిన్న పల్లెటూరి వాతావరణం నుండి వచ్చి, ఇంతటి పెద్ద వేదికపై తన టాలెంట్‌ను నిరూపించుకుని, టీవీ స్క్రీన్‌పై మెరవడం పట్ల వారు అమితానందం, గర్వం వ్యక్తం చేస్తున్నారు.

**-మండలంలో మిన్నంటిన హర్షాతిరేకాలు – ప్రముఖుల శుభాకాంక్షలు:**

మంగపేట మండలం చేరుపల్లి గ్రామం నుండి ఒక చిన్నారి ఇంతటి ప్రతిష్టాత్మకమైన షోకి ఎంపిక కావడం పట్ల స్థానికంగా పండగ వాతావరణం నెలకొంది. చిన్నారి శ్రీవియా భవిష్యత్తులో మరిన్ని




ఎత్తులకు ఎదగాలని, ఈ షో ద్వారా ములుగు జిల్లాకు, మంగపేట మండలానికి మంచి పేరు తీసుకురావాలని మండల ప్రముఖులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు కుటుంబ సభ్యులు ఆకాంక్షిస్తూ చిన్నారికి, వారి తల్లిదండ్రులకు ఘనంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీవియా డ్రామా జూనియర్స్ వేదికపై మరిన్ని అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చి టైటిల్ విజేతగా నిలవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

**-యాదవ ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న మండల యాదవ సంఘం నాయకులు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 24

యాదవులు ఐకమత్యంగా ముందుకు సాగి అన్ని రంగాల్లో రాణించాలని గంభీరావుపేట మండల యాదవ సంఘం అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ప్రధాన కార్యదర్శి బొంగు మల్లేశం యాదవ్ లు అన్నారు.ఆదివారం ఇటీవల గెలుపొందిన ముచర్ల, లింగన్నపేట గ్రామాల యాదవ ప్రజా ప్రతినిధులను మండల యాదవ సంఘం ఆద్వర్యంలో నాయకులతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా కృష్ణ కాంత్ యాదవ్ మాట్లాడుతూ..విద్యావంతులను ప్రోత్సహించి ఉన్నత స్థితిలో ఎదిగేందుకు సంఘం కృషి చేయాలన్నారు. చిన్న, పెద్ద తారతమ్యాలు లేకుండా అందరూ సహకరిఒచుకుంటే అన్నిరంగాల్లో ముందుంటారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చెవుల మల్లేశంయాదవ్ మండల నాయకులు గొడుగు దేవయ్య యాదవ్,



బినేమెని శ్రవణ్ యాదవ్,ప్రజాప్రతినిధులు స్వామి, యాదవ్ రమ్య యాదవ్ చిగురు యాదమ్మ కావేటి మౌనిక యాదవ్ పర్శరాములు యాదవ్ జుట్టు శ్రీనివాస్ కట్ట స్వామి యాదవ్ మాషణపేట దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో రోడ్డుపై పడిపోయిన వరి ధాన్యం బస్తాలు



శంకరపట్నం.మే24.తెలంగాణ పత్రిక

శంకరపట్నం మండల కేంద్రంలో ట్రాక్టర్‌లో తరలిస్తున్న వరి ధాన్యం బస్తాలు రోడ్డుపై పడిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. కేశవపట్నం, కరీంపేట ప్రధాన రహదారిపై జరిగిన ఈ ఘటనతో కొంతసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గోదాముకు ధాన్యం తీసుకెళ్తుండగా ట్రాక్టర్‌లోని బస్తాలు ఒక్కసారిగా కింద పడిపోయాయి. ఇరుకు రోడ్డుతో గ్రామస్తులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.రహదారి విస్తరణ చేపట్టాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# టీపీసీసీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు




శంకరపట్నం.మే24 తెలంగాణపత్రిక

శంకరపట్నం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బండారి తిరుపతి ఆధ్వర్యంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై కేక్ కట్ కట్ చేశారు.అనంతరం మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం కావాలని కార్యకర్తలు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి,మాజీ సర్పంచ్ మాజీ మండల అధ్యక్షుడు బస్వయ్య గౌడ్,కుంట తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు అలాగే స్థానిక కాంగ్రెస్ నాయకులు,యువజన విభాగం సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు జాతీయ స్థాయి గుర్తింపు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 24




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పీజీ కళాశాల పర్యావరణ పరిరక్షణ హరిత కార్యక్రమములో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు కళాశాలకు “ప్లాటినం సస్టైనబుల్ క్యాంపస్ పార్ట్నర్ “ జాతీయస్థాయి గుర్తింపు లభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి తెలిపారు ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్, ఎన్విరాన్ మెంటల్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన భారత్ ఎన్విరాన్ మెంట్ ప్రోగ్రాం – జాతీయ సుస్థిర క్యాంపస్ మిషన్ 2026లో భాగంగా ఈ అవార్డును ప్రకటించారని ప్రిన్సిపాల్ తెలిపారు గత నెల 22 నుండి 29 వరకు నిర్వహించిన ధైత్రి వారోత్సవాలను పురస్కరించుకొని కళాశాలలో చేపట్టిన పర్యావరణ కార్యక్రమాలకు గాను ఈ గుర్తింపు దక్కిందన్నారు ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు అనుగుణంగా కళాశాల క్యాంపస్ లో మొక్కలు నాటడం, నీటి పొదుపు, పరిశుభ్రత నిర్వహణ, విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణ పై విజయవంతంగా నిర్వహించినందుకు గాను ఈ అవార్డు లభించిందన్నారు. జూన్ 1న గచ్చిబౌలిలోని శాంతి సరోవర్ గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో జరగబోయే సస్టైనబుల్ క్యాంపస్ ఇంప్లాక్ట్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ 2026 సదస్సుకు హాజరు కావాలంటూ ఇప్పటికే ఆహ్వానం అందిందన్నారు జాతీయస్థాయి గుర్తింపు లభించడంలో కీలక పాత్ర పోషించిన వృక్ష శాస్త్ర అధ్యాపకులు సూచరణ్ ను ప్రిన్సిపాల్ అభినందించారు ఈ గుర్తింపు రావడానికి సహాయ సహకారాలు అందించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్. డాక్టర్. ఎం ప్రభాకర్ ఐక్యూఎస్ కోఆర్డినేటర్ డాక్టర్. వై. ఆంజనేయులు టాస్క్ కో ఆర్డినేటర్ డాక్టర్ జె. శ్రావణ్ కుమార్, ఎన్ ఎస్ఎస్. పి ఓ.పాక ధర్మపురి, స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్. ఎన్. ఆదివిష్ణు, డబ్ల్యూఈసి కోఆర్డినేటర్ వి వాణి డాక్టర్ కేవీ బిక్షమయ్య మనోహర్,శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, మహేష్, దీపికా, భార్గవి, శంకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం ఈ అవార్డును అందరూ కలిసి సాధించిన విజయమని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

# ఘనంగా టి పిసిసి అధ్యక్షుడి జన్మదిన వేడుకలు




-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 24

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం మహాత్మా గాంధీ విగ్రహం ఎదురుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో భారీ కేకు కట్ చేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు ఈసందర్భంగా మండల అధ్యక్షులు హమీద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల దళిత గిరిజన మైనారిటీ ప్రయోజనాల కోసం పనిచేసే పార్టీ అని అందులో భాగంగానే రాష్ట్ర అధ్యక్షునిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియమించడం జరిగిందని తెలిపారు అందరికీ న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఒక ఎడ్లబండి నడవడానికి రెండు జోడేడ్లు ఎలా అవసరమో అలాగే ప్రభుత్వము పార్టీ నడవడానికి మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరు కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో సంక్షేమ పథంలో సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించడంలో జోడి ఎడ్ల లాగా పని చేస్తూ ఉన్నారు రాబోయే 10 సంవత్సరాల వరకు కూడా కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టే విధంగా కృషి చేస్తున్న మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు భగవంతుడు ఆశీస్సులు అందించాలని మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరుతున్నట్లు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు గుర్రం రాజా గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్ కొత్తపెల్లి డైరెక్టర్ హజం కొత్తపెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మేడ భాస్కర్ నర్మల గ్రామ శాఖ అధ్యక్షులు గేరిగంటి నరసింహులు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు సింగల్ విండో డైరెక్టర్ మల్యాల రాజ్ వీర్ మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంగ్లా రాజు గౌడ్ సోషల్ మీడియా ఇంచార్జ్ గౌరీ శంకర్ యూత్ విభాగం అధ్యక్షులు దేశెట్టి రాజశేఖర్ నాయకులు శనిగరపు నరేష్ వర్మ ఇందిరమ్మ కమిటీ మెంబర్ లక్కము నాంపల్లి వేషాల ఎంకటి మరియు లక్కం బాబు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో జాతీయ సోదరుల దినోత్సవం



జగిత్యాల మే 24 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ సోదరుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు తమ అన్నదమ్ములను కానుకలతో సన్మానించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ జీవితంలో సవాళ్ళను ఎదుర్కొంటున్నప్పుడు, అన్నదమ్ముల సాన్నిధ్యం మనకు సాటిలేని స్థిరత్వాన్ని, మద్దతును, తోడును అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కే. కృష్ణా రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వ నాథము, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు ఎం. డి. యా కూబ్, వివిధ సంఘాల ప్రతినిధులు సింగం గంగాధర్, కండ్లె గంగాధర్, సింగం భాస్కర్, కే. సత్యనారాయణ,పబ్బా శివానందం, వొజ్జల బుచ్చి రెడ్డి, బి. రాజేశ్వర్,గంగము జలజ, సింగం పద్మ, బక్కశెట్టి లక్ష్మి, బొబ్బటి కరుణ,తదితరులు పాల్గొన్నారు.

# డివివోగా పదోన్నతి పొందిన శ్రీనివాస్ గౌడ్‌కు ఘన సన్మానం



ఇల్లంతకుంట మే 24 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలో గతంలో ఎంపీడీఓగా విధులు నిర్వర్తించిన గున్నాల శ్రీనివాస్ గౌడ్ సిద్దిపేట జిల్లా విజిలెన్స్ అధికారి (డివివో)గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆదివారం వల్లంపట్ల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక సీడీపీఓ నాయిని ఎల్లయ్య, మండల గౌడ సంఘం అధ్యక్షుడు గజ్జెల రాజశేఖర్ గౌడ్, సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్, మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాస్ యాదవ్, కట్ట నర్సింహా రెడ్డి, నాయిని ధర్మయ్య, నాయిని రమేష్, నేరెళ్ల శ్రీనివాస్, నాయిని మల్లేశం, పులి మల్లేశం, కీసరి రవి, నేరెళ్ల రాజు, కాసారపు పర్శరాములు, నాయిని మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోజుకు కనీసం 12 లారీల ధాన్యాన్ని అన్‌లోడ్ చేయాలి

-కామారెడ్డి జిల్లాఅదనపు కలెక్టర్ విక్టర్



కామారెడ్డి, మే 24, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఆదివారం కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్, లచ్చాపేట గ్రామాలను. అదనపు కలెక్టర్ విక్టర్ సందర్శించారు. అనంతరం మాచారెడ్డి గ్రామంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పీపీసీ కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి (డీసీవో)తో కలిసి పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.తదుపరి భిక్కనూర్‌లోని సప్తగిరి పీబీఆర్ ఇండస్ట్రీస్‌ను సందర్శించి మిల్లర్‌తో మాట్లాడి ఎలాంటి ఆలస్యం లేకుండా రోజుకు కనీసం 12 లారీల ధాన్యాన్ని అన్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ధాన్యం నిల్వలు పెరగకుండా మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్శనలో సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# శేరీలగ్రామప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు




-కొమిరిశెట్టి నరేందర్ గుప్తా

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 24 (తెలంగాణ పత్రిక):

శ్రీ మహాలక్ష్మి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వెల్దుర్తి వారి ఆధ్వర్యంలో మండల పరిధి శేరీల గ్రామంలో ఆదివారం శ్రీ మహాలక్ష్మి మల్టీస్పెషల్టి హాస్పిటల్ వ్యవస్థాపకుడు నరేందర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య బృందం వందలాదిమంది ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడారు. ప్రజా ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. వందలాది మంది పేద ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఉపయోగించుకునేలా చేయడం ప్రజల వృద్ధుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని ఉచిత సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో వచ్చిన ప్రజానీకానికి అనుభవాగ్నులైన డాక్టర్ల చేత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను కూడా పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన వారికి వాటర్ సౌకర్యం కూడా కల్పించడం జరిగిందన్నారు.

# న్యాయ కళాశాల సాధన సదస్సు విజయవంతం




-అధిక సంఖ్యలో తరలివచ్చిన ఆదివాసి గ్రామాలకు...

-చట్టాలు జీవోలు పరిరక్షణకు ఆదివాసి యువత కథం తొక్కలని జిఎస్పి పిలుపు...

వాజేడు తెలంగాణ పత్రిక ప్రతినిధి కీసరి ప్రసాద్, మే 24

వాజేడు మండల కేంద్రంలోని ఏ కళాశాల సాధన సదస్సు , భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని,ఎన్నో ఏళ్లగా గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్న క్రమంలో.మే 24న వాజేడు మండల రైతు వేదికలో న్యాయ కళాశాల సాధన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సుకి ముఖ్య అతిథులుగా గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి,ముర్రం వీరభద్రం,ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కొరస నర్సింహమూర్తి,వాసం నాగరాజు, పూసూరు దబ్బకట్ల సుమన్,చింతా సర్వేష్, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ న్యాయ కళాశాల సాధన సదస్సుకి ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.న్యాయ కళాశాల ఏర్పాటు కోసం గోండ్వానా సంక్షేమ పరిషత్ సోంది వీరయ్య ఆధ్వర్యంలో అనేక పోరాటల ఫలితంగా అనాడు 3 జీవో వచ్చిందని,3 జీవో వల్ల ఏజెన్సీ ప్రాంతంలో వంద శాతం ఉద్యోగాలు ఆదివాసులకే వచ్చాయని అన్నారు. అలాంటి జీవో గిరిజనేతరుల కుట్రలతో కోల్పోయామని తెలిపారు.అలాగే 1/70 చట్టం ఏజెన్సీ ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో అమలు చేయకుండా ఈ ప్రభుత్వాలు ఆదివాసుల పై దండయాత్ర చేస్తున్నారని,ఏజెన్సీ భూములు గిరిజనేతరులకు దార దత్తం తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఏజెన్సీ ఖనిజ సంపదంత దోచుకు తింటూ ఆదివాసి ప్రజలకు మొండి చేయి చూపుతున్నారని అన్నారు. ఇదంతా జరగకుండా మన ప్రాంత వనరులను మన 100% రిజర్వేషన్ కోల్పోకుండా కాపాడుకోవాలంటే, భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు జరగాలని అన్నారు. న్యాయ కళాశాల ఏర్పాటు జరిగితే ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి యువత విద్యారంగంలో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని, అలాగే ఏజెన్సీ ప్రాంత చట్టాల జీవోలు పరిరక్షించుకునే అవకాశం యువతకు ఉంటుందని వారు అన్నారు.ముందు ముందు న్యాయ కళాశాల సాధన కొరకు జిల్లాల వ్యాప్తంగా కార్యక్రమాలు చేపడతామని ఈ తరుణంలో తెలిపారు.ఈ న్యాయ కళాశాల సాధన సదస్సులకు పూర్తి మద్దతుగా అన్ని సంఘాలు నిలుస్తాయని వారు తెలిపారు.అనంతరం గోండ్వానా సంక్షేమ పరిషత్,ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జజ్జరి సత్యనారాయణ, కార్యదర్శి మొడెం జనార్ధన్,కార్యదర్శి నవీన్,ఎన్నుకోవడం జరిగింది. వాజేడు మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడు పద్దం సుధాకర్, ఉపాధ్యక్షులు కనితి ప్రవీణ్, కార్యదర్శి కారం రాజబాబు, కురుస అనిల్, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎ ఏన్ ఎస్ జిల్లా అధ్యక్షుడు కుంజ మహేష్,ఆదివాసీ నాయకులు బోదేబోయిన సురేష్, కృష్ణాపురం, గొల్లగూడెం, చెరుకూరు, గుమ్మడిదొడ్డి, మోట్ల గూడెం, పెనుగోలు, జంగాలపల్లి, కొంగాల, వాజేడు గ్రామాల ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# తల సేమియా చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం

**-146 యూనిట్ల రక్త సేకరణ, రక్తదానానికి కదిలిన కామారెడ్డి యువత**
**-హెల్మెట్లను అందజేసి అభినందించిన పట్టణ సీఐ నరహరి**

కామారెడ్డి ,మే 24, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆదిత్య హాస్పిటల్ సహకారంతో,కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంత మైందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఆదిత్య హాస్పిటల్ నిర్వాహకులు చిలువేరి మారుతి లు పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇచ్చిన కామారెడ్డి పట్టణ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరహరి మాట్లాడుతూ చిన్న పిల్లల ప్రాణాలను కాపాడడం కోసం ఆదిత్య హాస్పిటల్ నిర్వాహకులు చిలువేరి మారుతి, డాక్టర్ అజయ్ పేరాల,డాక్టర్ ఎన్ బాలు మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని, రక్తదానం చేసిన రక్త దాతలకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఖర్చు వెనకడుగు వేయకుండా హెల్మెట్లను అందజేయడం సామాజిక బాధ్యత కు నిదర్శనమని అన్నారు



యువత రక్త దానం చేయడానికి ముందుకు రావాలని రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాలి సమాజ హితం కోసము ముందుకు కదలాలని అన్నారు రక్తదానం చేసిన రక్త దాతలకు ప్రశంసా పత్రాలను హెల్మెట్లను బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ నీల బాలు,చిలువేరి మారుతి,డాక్టర్ అజయ్ పేరాల, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ అహ్మద్, జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్,కోశాధికారి కస్వ వెంకటేష్, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చిలువేరి శ్రీదేవి,కోశాధికారి రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ సభ్యులు డాక్టర్ జైపాల్ రెడ్డి ఆధ్యాత్మిక విభాగం అధ్యక్షులు ఎల్లంకి సుదర్శన్,అనంతుల అఖిల్,మందుల రామచంద్రం, బట్టు బరద్వాజ్, వంశీ,తల సేమియా బ్లడ్ బ్యాంక్ సభ్యులు పాల్గొన్నారు.

# 5 రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి






**-రానున్న రోజుల్లో అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా ముందస్తు ప్రణాళికతో కొనుగోలు పూర్తి చేయాలి**
**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి ,మే 24, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లాలోని వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాలతో పంటలు తడవకుండా కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ స్పష్టం చేశారు.ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పలువురు మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్, ఈ నెల 25 నుంచి నిర్వహించనున్న ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక మహిళా సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. గోదాముల కొరత, లారీలు, హమాలీల సమస్యలు ఉన్న చోట వెంటనే పరిష్కరించాలని సూచించారు.రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులు వేగంగా అందేలా ట్యాబ్ ఎంట్రీలు, డేటా అప్‌డేషన్‌ను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదివారాల్లో కూడా చెల్లింపుల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెట్టే మధ్యవర్తులు, మిల్లర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. తాలు, తరుగు పేరుతో రైతులను మోసం చేసే వారిని ఉపేక్షించబోమన్నారు.ఈ సీజన్‌లో తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేయడంతో పాటు రూ.45 వేల కోట్లకు పైగా చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. వ్యవసాయ క్షేత్రాల్లో పంటల అవశేషాలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం పెరగడంతో పాటు నేల సారవంతత దెబ్బతింటుందని, దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్‌లో భాగంగా ఈ నెల 25 నుంచి 30 వరకు నిర్వహించే మహిళా సంక్షేమ వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం విజయవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ మరియు సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వేచి ఉండే పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. నేటి నుండి మహిళా సాధికారితకార్యక్రమాలు ప్రారంభం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా రేపటి నుండి మే 25 నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా మహిళా సాధికారిత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక, ఆరోగ్య భద్రతా అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వివిధ శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాల్లో మహిళల భద్రతపై అవగాహన, పోషణ కార్యక్రమాలు, అంగన్‌వాడీ సేవల బలోపేతం, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, బాల్య వివాహాల నివారణ, మహిళల ఆరోగ్య పరీక్షలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాలు, మండలాలు, పట్టణ స్థాయిలో అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఏ సి ఎల్ బిఎన్‌వీ గిరి ఇంచార్జి, పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, బియ్యంశ్రీకాంత్, డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా

**-గాంధీ చౌక్‌లో కాంగ్రెస్ శ్రేణుల సందడి**
**-కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 24, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి కేక్ కట్ చేసి మహేష్ కుమార్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గాంధీ చౌక్ ప్రాంతం మొత్తం కాంగ్రెస్ జెండాలు, పార్టీ నినాదాలతో కళకళలాడింది. నాయకులు ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్




పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఆయన నాయకత్వం కీలకంగా మారిందన్నారు. ప్రజల ఆశయాలు, సంక్షేమం దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.అలాగే రానున్న రోజుల్లో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్‌ను మరింత బలపరచేందుకు కార్యకర్తలు ఐక్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటారు.

## వనమంతా జన సందోహం-అమ్మ వనంలో భక్త గణం

**-వనదుర్గమ్మను దర్శించి తరించిన భక్తజనం**
**-తీరొక్క మొక్కులు చెల్లించుకున్న భక్తులు**
**-మంజీరాలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు**
**-వన దుర్గమ్మ నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల క్షేత్రం**

పాపన్నపేట, మే 24: (తెలంగాణ పత్రిక)



దేశంలోనే రెండో వన దుర్గ మాత ఆలయంగా.... జనమేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వన దుర్గామాత క్షేత్రం ఆదివారం భక్తులతో జనసంద్రమైంది. వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయలకు భక్తులు పోటెత్తారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. ఆలయ అర్చకులు వేకువజామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వన దుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యామ్, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నది పాయలో పుణ్యా స్నానాలు ఆచరించి వన దుర్గాదేవి దర్శనానికి భక్తులు బారులు తీరారు. అమ్మ దర్శనంతో భక్తులు తన్మయత్వం చెందారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల మధ్య బోనాలు, ఒడిబియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. వన దుర్గమ్మ.. దీవించమ్మ... అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాటు చేశారు.

## ముత్యాలమ్మ బోనాల పండుగకు హాజరైన సర్పంచ్

**-మాది జెడ్పిటిసి**

కామారెడ్డి ,మే 24, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని ముత్యాలమ్మ ఆలయ కమిటీ వారు ఆదివారం ఆలయ ఆవరణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆలయ అభివృద్ధికి స్థానిక సర్పంచి ఐరన్ నరసయ్య 5,116 రూపాయలు విరాళంగా అందజేశారు. బోనాల పండుగ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల్ గౌడ్ శ్రీనివాస్ వాపు సభ్యులు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వద్ద చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతోపాటు సీనియర్ జర్నలిస్ట్ రామచంద్రం. కొండ్ల గోపాల్. అనుమాల శ్రీనివాస్. కొండ్ల శ్రీనివాస్ తో పాటు భక్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి విద్యార్థుల ఫీజుల బకాయిల విషయం చర్చించరా

**-ప్రభుత్వం ఏర్పడ్డ దగ్గర నుండి వేల కోట్ల రూపాయల భూములు అమ్ముతున్నారు కానీ అవి విద్యార్థుల సంక్షేమానికి ఖర్చు పెట్టరా**

మిర్యాలగూడ ప్రతినిధి//మే 24:(తెలంగాణ పత్రిక):-



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి వేల కోట్ల రూపాయల ప్రభుత్వ భూములు అమ్ముతున్నాడు కానీ బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువు కోసం పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో కోర్సు పూర్తయిన విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యాలు నిరాకరిస్తున్నాయని ఫీజులు మొత్తం చెల్లిస్తేనే ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలు ఇస్తామని చెబుతున్నాయన్నారు. ప్రభుత్వం మాత్రం ఫీజు బకాయిలు ఇవ్వకుండా వేలకోట్ల రూపాయలు కాంట్రాక్టర్లకు మాత్రం ఇస్తున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నది ప్రజల కోసమా కాంట్రాక్టర్ల కోసమా అని ఈ సందర్భంగా లింగం గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రశ్నించారు.

## 31న కామారెడ్డి కర్షక్ బిఈడి కళాశాలలో రౌండ్ టేబుల్ సమావేశం



కామారెడ్డి , వే24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి ప్రాంతానికి గోదావరి జలాలను తీసుకురావాలనే ఉద్దేశంతో గత 20 సంవత్సరాలుగా మనం ప్రయత్నాలు చేస్తున్నాం గత రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల కార్యక్రమంలో భాగంగా సెవెంత్ లింకు కెనాల్ అని ప్రకటించి ఆ తర్వాత వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలన చేసినప్పటికీ కాళేశ్వరం ప్రాజెక్టు పేరును 21, 22 లింకు కెనాల్ ను మన ప్రాంతానికి గోదావరి జిల్లాలో తరలిస్తామని ప్రకటించారు పది సంవత్సరాలుగా మనల్ని ఆశల్లో ఉంచారు. ఈ మధ్యలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా లింకు కెనాల్కు ఎలాంటి నిధులు మంజూరు చేయకుండా దాచారం చేస్తున్నారు. కామారెడ్డి లసాధన సమితి తరపున రెండుసార్లు క్షేత్రస్థాయిలో పర్యటన జరిపి అధికారులకు వినతి పత్రం అందజేయడం జరిగింది అయినప్పటికీ ఎలాంటి స్పందన లేదు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా సమితి జల సాధన సమితి ఆధ్వర్యంలో ఈనెల 31న వచ్చే ఆదివారం కామారెడ్డిలో స్థానిక కర్షక్ బి.ఎడ్ కాలేజీ ఆవరణలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడమైనది. దీనికి స్థానిక ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు, అందరూ హాజరై రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ సందర్భంగా ఆదివారంఒక కరపత్రాన్ని విడుదల చేయడమైనది. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి జిల్లా కన్వీనర్ వై వెంకట్రామిరెడ్డి జలసాధన సమితి నాయకులు టి హనుమాన్లు కే వేణుగోపాల్ కె శ్రీనివాస్ పి అంజయ్య ఫిరంగి రాజేశ్వర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### జ్ఞాపకాల తోటలో స్నేహ గీతం పూర్వ విద్యార్థుల సమ్మేళనం




రాయికల్ మండల మే 24(తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో 2005-06 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు రెండు దశాబ్దాల కాలం తర్వాత ఆదివారం పట్టణంలోని శివాజీ రెడ్డి గార్డెన్స్ లో కలుసుకున్నారు తమ పాఠశాల జ్ఞాపకాలు ను పంచుకున్నారు ఆనాడు తమకు వివిధ సబ్జెక్టులను బోధించిన ఉపాధ్యాయులు టి. అనంత గిరిధర్,గాజెంగి వెంకటయ్య, పొన్నం రమేష్ కామని లక్ష్మయ్య, చెరుకు మహేశ్వర శర్మ,కన్నవేని మల్లారెడ్డి,లక్కాడి రాజారెడ్డి రంగోజి శ్రీనివాస్ జగదీశ్వర్, ఉమా రాణి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 2005-06 బ్యాచ్ విద్యార్థులు చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు తెలిపారు.ఇరవైసంవత్సరాల తర్వాత మళ్లీ కలుసుకునే అవకాశం వచ్చిందని ఆనందించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడిపే స్థాయికి విద్యార్థులు ఎదగడం గర్వకారణంమని అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బొల్లె రమేష్, అబ్దుల్ వాజిద్ , అందె శంకర్,ఆకు రాజేందర్, వంగల ప్రవీణ్ జె.బాపురావు, మ్యకల తిరుపతి , సాదిక్ , కళ్యాణ్, రామెల్లి సురేష్ ముజాహిద్ ముజ్జు ,చెలిమెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం-నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ ప్రతినిధి//మే 24:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడు తండాకు చెందిన పానుగోతు ప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందిన అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మిర్యాలగూడ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ ఆయనను స్వగృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రసాద్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదం వల్ల కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మానవతా దృక్పథంతో 15వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నల్లమోతు సిద్ధార్థ మాట్లాడుతూ ప్రజలకు కష్ట సమయంలో అండగా ఉండటం తన బాధ్యత అని అవసరమైన ప్రతి సందర్భంలో ప్రజల పక్షాన నిలుస్తానని తెలిపారు. ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం అందించిన నల్లమోతు సిద్ధార్థ ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు గ్రామస్థులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట చౌగాని బిక్షం గౌడ్, ధనావత్ బాలాజీ నాయక్, పానుగోతూ ఈశ్వర్ నాయక్, కిషన్ నాయక్ , ఎం.డి. షోయబ్ ఖాన్, బోడ నాయక్, శంకర్ నాయక్, నాగేష్, సైదా పటేల్, సిహెచ్ రాంబాబు, పి నగేష్, సైదులు, దీప్లా, యశ్వంత్, తదితరులు ఉన్నారు..

# లోడింగ్, అన్ లోడింగ్ వేగంగా పూర్తి చేయాలి

**-ధాన్యానికి అనుగుణంగా వాహనాలను సమకూర్చాలి**
**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 24, తెలంగాణ పత్రిక



జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, వాహనాల్లో లోడింగ్, రైస్ మిల్లులు, గోదాముల్లో అన్ లోడింగ్ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ధాన్యం కొనుగోళ్లు, తూకం వేసిన బస్తాల తరలింపు, వాహనాలు, హమాలీల సంఖ్య పెంచడం, మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడంపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణా భివృద్ధి శాఖ, మెప్మా, రవాణా శాఖ .. అలాగే జన గణనపై సీపీఓ శ్రీనివాసాచారి, ఛార్జ్ అధికారులు తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మండలాల వారీగా మొత్తం వచ్చిన ధాన్యం ఎంత? ఇప్పటి దాకా కొనుగోలు చేసింది ఎంత? అని అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్లు అందుబాటులో ఉండి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువలు తనిఖీ చేయాలని సూచించారు. తుది దశలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలని, అక్కడి వాహనాలు, హమాలీలను మరో కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు.అన్ని రైస్ మిల్లుల్లో అన్ లోడింగ్ పరిశీలిస్తూ.. పూర్తి అయిన వాహనాలను కొనుగోలు కేంద్రాలకు పంపించాలని అధికారులకు సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాల తరలింపునకు ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చేలా చూడాలని జిల్లా రవాణా శాఖ అధికారిని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్, అపరెల్ పార్క్, గోదాములు, రైస్ మిల్లుల్లో అన్ లోడింగ్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, హమాలీల సంఖ్య పెంచాలని సూచించారు. జన గణన పకడ్బందీగా చేయాలి జిల్లాలో జన గణన పకడ్బందీగా వేగంగా చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మండలాల వారీగా పురోగతి పై ఆరా తీశారు. ఛార్జ్ అధికారులు తమ పరిధిలోని సూపర్ వైజర్లు, ఎన్యూమ రేటర్లతో సమావేశం నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పరిశీలించి.. వివరాలను గడువులోగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

# పంట అవశేషాల దహనంపై విస్తృత అవగాహన కల్పించాలి

**-ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డిప్యూటీ ముఖ్యమంత్రి**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 24, తెలంగాణ పత్రిక



పంట అవశేషాల దహనంతో కలిగే నష్టాలపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు ధాన్యం కొనుగోళ్లపై ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాద్ పౌర సరఫరాల సంస్థ కార్యాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి హాజరయ్యారు.డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, యాసంగి-2026 ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా విజయవంతంగా నిర్వహిస్తున్న పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినా ఏ ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల మంత్రివర్గం సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే చేయాలని ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా పంట అవశేషాలను పొలాల్లో కాల్చకుండా రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. పంట అవశేషాల దహనం వల్ల వాయు కాలుష్యం పెరగడంతో పాటు అగ్ని ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో టామ్‌టామ్ ద్వారా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటు విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. అవగాహన కార్యక్రమాల అనంతరం కూడా పంట అవశేషాలను కాల్చితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఈ నెల చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికంగా ఉండే హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ,మంత్రివర్గం సన్‌ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చూడాలని, వరి కొయ్యలను కాల్చకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా వారోత్సవాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలి ప్రజా ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని జిల్లాల్లో మహిళా వారోత్సవాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. అన్ని జిల్లాల్లో వేడుకలు రోజు వారీగా ఘనంగా నిర్వహించాలని సూచించారు.ఘనంగా నిర్వహించాలి ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 25 నుంచి 30వ తేదీ వరకు మహిళా వారోత్సవాలు ప్రణాళిక ప్రకారం ఘనంగా నిర్వహించాలని మహిళా వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మహిళా, శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, మెప్మా శాఖల అధికారులు సమన్వయంతో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో మరింత వేగం పెంచాలని, వాహనాలను సరిపడా సమకూర్చాలని, హమాలీల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు.సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ రాజేందర్ రెడ్డి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, డీటీఓ లక్ష్మణ్ కుమార్, డీసీఎస్ఓ బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, డీఏఓ అఫ్జల్ బేగం, డీసీఓ రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, మార్కెటింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో దొంగలు ఆయుధాలు ధరించడం కలకలం రేపింది

కామారెడ్డి, మే 24, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జిల్లా కేంద్రమైన కామారెడ్డి పట్టణంలో దొంగల సంచారం కలకలం రేపుతోంది. జిల్లా పోలీస్ కార్యాలయం వెనక కాలనీ అయిన జయశంకర్ కాలనీలో దొంగలు సంచరించిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు కావడంతో సంచలనం సృష్టిస్తుంది. దొంగలు అర్ధరాత్రి వేళలో చేతిలో ఆయుధాలతో సంచరిస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారు. కామారెడ్డి పట్టణంలో దొంగల సంచారం ఎక్కువ అయింది అనడానికి ఇటీవల లిక్కర్ మార్ట్, షాపు, ఇళ్లలో భారీ చోరీలకు పాల్పడ్డారు. సీసీ కెమెరాలు, సాంకేతికత ఆధారంగా చోరీలకు పాల్పడుతున్న దొంగలకు పోలీసులు చెక్ పెడుతున్నప్పటికీ దొంగల సంచారం తగ్గకుండా పెరుగుతూనే ఉంది. తాజాగా జయశంకర్ కాలనీలో దొంగలు ఆయుధాలతో సంచరిస్తూ కలకలం సృష్టించారు. కాలనీలో దొంగలు సంచరిస్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలలో రికార్డు అయ్యాయి.



**-ఇళ్లకు తాళం వేసి ఊర్లకు వెళ్లేవారు.**

తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ అర్ధరాత్రి వేళలో దొంగతనానికి పాల్పడేందుకు రెక్కీ నిర్వహిస్తున్నట్లు స్థానికులు అనుమానిస్తున్నారు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. గతంలో కూడా ఇదే కాలనీలో భారీ దొంగతనాలు జరిగినట్లు స్థానికులు తెలిపారు. వేసవికాలం దృష్ట్యా సెలవులు ఉండడంతో పలువురు ఇళ్లకు తాళాలు వేసి టూర్లు, సొంత గ్రామాలకు వెళ్తున్నారు. ఇదే అదునుగా దొంగతనాలకు పాల్పడేందుకు రెక్కీ నిర్వహిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇళ్లకు తాళం వేసి ఊర్లకు వెళ్లేవారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచిస్తున్నారు. కాగా పోలీసులు శివారు కాలనీలతో పాటు అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాధానం ఇవ్వాలని వారు సూచించారు.

# ఈ నెల 27 వ తేదీ నుంచి పాలిసెట్ కౌన్సిలింగ్





నంగునూరు, మే 24(తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాష్ట్రంలోని పాలిటెక్నిక్ లలో ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల అయింది. పాలిసెట్ ఫలితాలు శనివారం విడుదల అయ్యాయి. దీంతో ప్రవేశాల ప్రక్రియకు రంగం సిద్ధమైంది. పదోతరగతి పాసై పాలిసెట్ 2026 ఎంపీసీ స్ట్రీమ్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ కోర్సుల్లో చేరడానికి విద్యార్థులు చేయాల్సిన ప్రక్రియను ఈ షెడ్యూల్ లో ప్రకటించారు.

**-మొదటి దశ కౌన్సిలింగ్**

ఈ నెల 27 వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు ఆన్‌లైన్ లో విద్యార్థులు తమ వివరాలను నమోదు చేసుకుని, ఫీజు చెల్లించడం ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. ఇందుకోసం అభ్యర్థులు తమ ప్రాథమిక సమాచారాన్ని నమోదు చేయాలి. ప్రాసెసింగ్ రుసుం చెల్లించాలి. ధ్రువ పత్రాల పరిశీలన కోసం తమకు సమీపంలోని సహాయ కేంద్రాన్ని (హెల్ప్ లైన్ సెంటర్) ఎంపిక చేసుకోవాలి. ధ్రువ పత్రాల పరిశీలన కోసం ఎంపిక చేసుకున్న సహాయ కేంద్రంలో తమకు అనుకూలమైన తేదీ, సమయం ఎంపిక చేసుకుని సబ్మిట్ చేయాలి. ధ్రువ పత్రాల పరిశీలన ఈ నెల 29 తేదీ నుంచి జూన్ 1 వ తేదీ వరకు జరుగుతుంది. అభ్యర్థులు తాము చేసుకున్న స్లాట్ బుకింగ్ ప్రకారం నిర్ణీత సమయానికి ధ్రువ పత్రాల పరిశీలన కోసం వెళ్లాలి. ధ్రువ పత్రాల పరిశీలన కోసం అభ్యర్థులు తమ వెంట పాలిసెట్ – 2026 ర్యాంక్ కార్డు, పాలిసెట్ హాల్ టికెట్, ఎస్సెస్సీ మార్కుల జాబితా, ఎస్సెస్సీ హాల్ టికెట్, స్టడీ సర్టిఫికెట్లు, టీసీ, కుల ధ్రువపత్రం (ఆయా వర్గాలకు రిజర్వేషన్ కోసం), ఆదాయ ధ్రువ పత్రం(ఫీ రీయింబర్స్మెంట్ కోసం), ఈడబ్ల్యూఎస్ ధ్రువ పత్రం(ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కోసం) ఒరిజినల్ ధ్రువ పత్రాలతో పాటు మూడు సెట్ల జిరాక్స్ లను వెంట పెట్టుకోవాలి. ఒక సెట్ జిరాక్స్ కాపీలను ధ్రువ పత్రాల పరిశీలన సమయంలో సమర్పించాలి. పాలిసెట్ 2026 పరీక్ష కోసం దరఖాస్తు చేసినపుడు ఇచ్చిన ఫోన్ నెంబర్ కలిగిన ఫోన్(ఓటీపీ కోసం) వెంట తెచ్చుకోవాలి. ధ్రువపత్రాల పరిశీలన తరువాత అభ్యర్థుల పోన్ కు లాగిన్ ఐడీ, పాస్వర్డ్ వస్తుంది. లాగిన్ ఐడీ, పాస్వర్డ్ ఆధారంగా ఈ నెల 29 వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు తమకు ఇష్టమైన పాలిటెక్నిక్ లలో నచ్చిన బ్రాంచిలో సీటు కోసం ప్రాధాన్యత క్రమంలో వెబ్ ఆప్షన్స్ ఎంపిక చేసుకోవాలి. ఒకటికి రెండుసార్లు వెబ్ ఆప్షన్లు పరిశీలించుకుని, అవసరమయితే మార్చుకుని సంతృప్తి చెందితే జూన్ 3 వ తేదీన వెబ్ ఆప్షన్లు ఫ్రీజ్ చేయాలి. ఫ్రీజ్ చేసిన తరువాత వెబ్ ఆప్షన్లు మార్చడం కుదరదు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఒకటికి రెండు సార్లు వెబ్ ఆప్షన్లు పరిశీలించుకుని ఫ్రీజ్ చేయాలి. జూన్ 6వ తేదీన సీట్ల కేటాయింపు జరుగుతుంది. అభ్యర్థుల వెబ్ ఆప్షన్లు అనుసరించి, ర్యాంకు, రిజర్వేషన్ల ఆధారంగా సీట్ల కేటాయింపు జరుగుతుంది. కేటాయింపు విషయం అభ్యర్థుల పోన్ కు సమాచారం వస్తుంది. సమాచారం వచ్చిన తరువాత జూన్ 6వ తేదీ నుంచి 9వ తేదీ వరకు వెబ్ సైట్ నుంచి సీటు కేటాయింపు ఉత్తర్వు డౌన్లోడ్ చేసుకుని, రుసుమును ఆన్లైన్ లో చెల్లించాలి. రుసుము చెల్లించిన తరువాత ఆన్లైన్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. జూన్ 8వ తేదీ నుంచి 9 వ తేదీ వరకు అభ్యర్థులకు కేటాయించిన పాలిటెక్నిక్ లకు వెళ్లి రిపోర్టు చేసి ఆయా ధ్రువ పత్రాలను సమర్పించాలి. మెరుగైన సీటు కోసం తుది దశ కౌన్సిలింగ్ కు హాజరు కావాలని అనుకునే అభ్యర్థులు ధ్రువ పత్రాలను తుది దశ కౌన్సిలింగ్ తరువాత పాలిటెక్నిక్ లో సమర్పించాలి. పాలిటెక్నిక్ లో చేరిన అభ్యర్థులకు జూన్ 9 వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం అవుతాయి. జూన్ 9 వ తేదీ నుంచి 19 వ తేదీ వరకు ఓరియెంటేషన్ తరగతులు నిర్వహిస్తారు.

**-చివరి దశ కౌన్సిలింగ్**

మొదటి దశలో పాల్గొనని విద్యార్థులు, సీటు రాని విద్యార్థులతో పాటు, మొదటి దశలో సీటు పొందిన వారు అంత కంటే మెరుగైన బ్రాంచితో పాటు, మెరుగైన కళాశాలలో సీటు కావాలనుకునే విద్యార్థుల కోసం తుది దశ కౌన్సిలింగ్ జూన్ 15 తేదీన ప్రారంభం అవుతుంది. ఇందు కోసం జూన్ 15వ తేదీన రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ధ్రువ పత్రాల పరిశీలన 16 వ తేదీన జరుగుతుంది. మొదటి దశలో రిజిస్ట్రేషన్ చేసుకోని వారు, రిజిస్ట్రేషన్ చేసుకున్నా ధ్రువ పత్రాల పరిశీలనకు హాజరు కాని వారు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రెండవ దశలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న విద్యార్థులందరూ జూన్ 16 వ తేదీన ధ్రువపత్రాల పరిశీలనకు హాజరై లాగిన్ ఐడీ, పాస్వర్డ్ పొందాలి. మొదటి దశ, రెండవ దశలో లాగిన్ ఐడీ పొందిన వారు జూన్ 16 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకుని ఫ్రీజ్ చేయాలి. జూన్ 20 వ తేదీన రెండవ దశ సీట్ల కేటాయింపు జరుగుతుంది. సీట్లు పొందిన వారు కేటాయింపు ఉత్తర్వు డౌన్లోడ్ చేసుకుని, రుసుమును ఆన్లైన్ లో చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. తర్వాత పాలిటెక్నిక్ కు వెళ్ళి ధ్రువ పత్రాలను సమర్పించి తరగతులకు హాజరు కావాలి. పాలిసెట్ 2026 కౌన్సిలింగ్ కు హాజరయ్యే వారు ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సినవి

ఫీజు చెల్లించిన తర్వాత తప్పనిసరిగా స్లాట్ బుక్ చేయాలి

ధ్రువ పత్రాల పరిశీలనకు తప్పనిసరిగా హాజరు కావాలి

వెబ్ ఆప్షన్లు జాగ్రత్తగా ఇవ్వాలి

సీటు వచ్చిన తర్వాత సెల్ఫ్ రిపోర్టింగ్, పాలిటెక్నిక్ లో రిపోర్టింగ్ రెండూ చేయాలి

వీటిలో ఏదైనా చేయకపోతే సీటు రద్దు అయ్యే అవకాశం ఉంది

**-ఉచిత నమోదు.. స్లాట్ బుకింగ్**

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేటలోని సిద్ధిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ లో పాలిసెట్ కౌన్సిలింగ్ కు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత నమోదు, స్లాట్ బుకింగ్ సౌకర్యం కల్పించినట్లు పాలిటెక్నిక్ ప్రధానచార్యుడు అలుగోజు గోవర్ధన్ తెలిపారు. విద్యార్థులు పాలిటెక్నిక్ కు వచ్చి రిజిస్ట్రేషన్ రుసుము చెల్లిస్తే ఎలాంటి ఆన్లైన్ ఛార్జీలు లేకుండా స్లాట్ బుకింగ్ చేస్తామని చెప్పారు. అభ్యర్థులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

**-రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో పాలిసెట్ హెల్ప్ లైన్ సెంటర్**

పాలిసెట్ కౌన్సిలింగ్ కు హాజరయ్యే అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన కోసం రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో హెల్ప్ లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పాలిటెక్నిక్ ప్రధానచార్యుడు అలుగోజు గోవర్ధన్ తెలిపారు. సిద్ధిపేట జిల్లాలో రాజగోపాలపేట పాలిటెక్నిక్ తో పాటు, చిన్నకోడూరు మండలంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్, హుస్నాబాద్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్, చేర్యాల లోని ప్రభుత్వ పాలిటెక్నిక్, గజ్వేల్ లోని ప్రభుత్వ ఆదర్శ పాలిటెక్నిక్ లలో హెల్ప్ లైన్ కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. పాలిసెట్ అభ్యర్థులు రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కేంద్రంలో ధృవ పత్రాల పరిశీలన కోసం స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు.

# రైతుల రాస్తారోకో క్వింటాలుకు మూడు కిలోల తరుగు తీస్తున్నారని రైతుల ఆవేదన





**-ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు**

నంగునూరు, మే 24(తెలంగాణ పత్రిక):

బియ్యపు మిల్లుల యజమానులు, అధికారులు కుమ్మక్కై రైతులకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపిస్తూ సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకులలో సిద్ధిపేట హనుమకొండ జాతీయ రహదారిపై ఆదివారం రైతులు రాస్తారోకో చేశారు. ఒక క్వింటాలుకు మూడు కిలోల తరుగు తీస్తున్నారని ఈ సందర్భంగా రైతులు ఆరోపించారు. బియ్యపు మిల్లుల యజమానులతో మాట్లాడితే ఎలాంటి సమాధానం చెప్పడం లేదన్నారు. డిఎస్ఓ కు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని రైతులు వాపోయారు. ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా నిరసనగా రైతులు ఎండను లెక్క చేయకుండా జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. దీంతో సిద్ధిపేట, హనుమకొండ వైపు వెళ్ళే వందల వాహనాలు నిలిచి పోయాయి. ఫలితంగా ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రైతులు రాస్తారోకో చేస్తున్న విషయం తెలుసుకున్న రాజగోపాలపేట ఎస్సై వివేక్ ఆధ్వర్యంలోనీ పోలీసులు పాలమాకుల చేరుకుని రైతులకు నచ్చజెప్పారు. డీఎస్ఓతో మాట్లాడి రైతుల సమస్య వివరించారు. వెంటనే బియ్యపు మిల్లుల యజమానులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని డీఎస్ఆర్ హామీ ఇచ్చారు. దీంతో రైతులు శాంతించి రాస్తారోకో విరమించారు. సర్పంచ్ పోతరబోయిన ఓజాలు, బీఆర్ఎస్ నాయకులు వర్ధోలు వేణు చక్రవర్తి, దుంబాల శ్రీనివాస్ రాస్తారోకోలో పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు. రైతుల సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకోలో రైతులు వేల్పుల అయిలయ్య, నాంపల్లి శీను, రేపాక రవీందర్ రెడ్డి, గుండెల్లి రాకేశ్, బయ్యారం అశోక్, వి చంద్రం, వై కనకయ్య, వి బాల మల్లు, సంపంగి యాదయ్య, ఏటి ఆంజనేయులు, నవీన్, ఎం నర్సింలు, జి.ఐలయ్య, జి నర్సయ్య, అంజయ్య, ఎస్ వెంకట్, పి.సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పంట చేనులో, పొలాలలో మంటలు పెట్టకూడదని హెచ్చరిక

**–గూడూరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి**

గూడూరు మండల ప్రతినిధి:– మే 24. (తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల వివిధ గ్రామాల రైతులకు ముఖ్య సూచనలు. ప్రస్తుతం కొంత మంది రైతులు పంట కోత అనంతరం, మిగిలిన పంట అవశేషాలను తొలగించేందుకు చెనుల్లో మంటలు పెడుతున్నారు. ఇలా మంటలు పెట్టడం వల్ల గాలి వేగం కారణంగా, అగ్ని పక్కనున్న పొలాలకు వ్యాపించి ఇతర రైతుల పంటలు, గడ్డి మోపులు, వ్యవసాయ పరికరాలు, విద్యుత్ తీగలు దగ్ధమయ్యే ప్రమాదం ఉంది. దీనివల్ల భారీ స్థాయిలో పంట నష్టం, ఆర్థిక నష్టం సంభవిస్తుంది. అలాగే అగ్ని ప్రమాదాల వల్ల రైతుల మధ్య వివాదాలు తలెత్తే అవకాశం కూడా ఉంటుంది. కొన్నిసార్లు గ్రామాల సమీపం లోని ఇండ్లు, పశువుల షెడ్లు, చెట్లు కూడా మంటలకు గురయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ చెనుల్లో లేదా పంట అవశేషాల వద్ద మంటలు పెట్టవద్దు. పంట అవశేషాలను శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించాలి. పొలాల వద్ద ఎక్కడైనా మంటలు కనిపించిన వెంటనే గ్రామస్థులకు, సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలి. ప్రతి రైతు అప్రమత్తంగా ఉండి, అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకొని, తమ పంటతో పాటు ఇతర రైతుల ఆస్తులను కూడా కాపాడాలని, పోలీస్ తెలిపారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం -- అల్వాల ధర్మయ్య

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 24, తెలంగాణ పత్రిక



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు ఏమి చేసిందని ప్రశ్నించే వారికి ఇవి కేవలం శాంపుల్ మాత్రమేనని బోయిన్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి అల్వాల ధర్మయ్య పేర్కొన్నారు.రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, యువత ఉపాధి, పేదల గృహ అవసరాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేసి రైతులకు పెద్ద ఊరటనిచ్చిందని తెలిపారు. అదేవిధంగా రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా కొనసాగిస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తోందన్నారు.మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం, గ్యాస్ సిలిండర్‌పై సబ్సిడీ అందించడం వంటి పథకాలు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని చెప్పారు. రైతు భరోసా, రైతు కూలీలకు ఆర్థిక సాయం, సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందించడం ద్వారా రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన పూర్తి చేసి సామాజిక న్యాయానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేయడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల కోసమే రూ.55 వేల కోట్లకు పైగా ఖర్చు చేసిందని తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ప్రతి కుటుంబానికి సొంత ఇంటి కలను నెరవేర్చుతోందన్నారు.చివరిగా "జై కాంగ్రెస్ -- జై జై కాంగ్రెస్" అంటూ కార్యకర్తలు, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలవాలని అల్వాల ధర్మయ్య పిలుపునిచ్చారు.

## ముువ్వ రామారావు తల్లి సామ్రాజమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న...సిదార్ధ



మిర్యాలగూడ ప్రతినిధి//మే 24:(తెలంగాణ పత్రిక):-

జనవిజ్ఞాన వేదిక నాయకులు, జ్యోతి హాస్పిటల్స్ చైర్మన్ మువ్వా రామారావు తల్లి సామ్రాజమ్మ చిత్రపటానికి బిఆర్ఎస్ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించరు. ఈ సందర్భంగా ఆయన మువ్వా రామారావు మరియు వారి కుటుంబ సభ్యులను కలిసి వారిని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని వారు అన్నారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. వారి వెంట వింజం శ్రీధర్ రావు, ఎండి షోయబ్ ఖాన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కార్మికుల జీతాల పెంపు చారిత్రాత్మకం

-నంగునూరు ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్



నంగునూరు, మే 24(తెలంగాణ పత్రిక):
కార్మికుల వేతనాలు పెంచడం చరిత్రాత్మకమని నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సాదుల పవన్ కుమార్ అన్నారు. రాష్ట్రంలోని కార్మికులకు కనీస వేతనాన్ని రూ.20 వేలుగా నిర్ణయించిన నేపథ్యంలో నంగునూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్, సీనియర్ నాయకుడు శేరి సురేందర్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కార్మికులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. "కార్మికుడు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. వారి చెమటకు విలువ ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత" అని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకున్నదని తెలిపారు. కార్మికుల జీతాల పెంపు కేవలం హామీ మాత్రమే కాదని, అది ప్రభుత్వ కమిట్‌మెంట్ అని వారు స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ నిర్ణయం ద్వారా ప్రజా ప్రభుత్వంగా మరోసారి నిరూపించిందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1 కోటి 11 లక్షల మంది కార్మికులకు ఈ నిర్ణయం ప్రత్యక్ష ప్రయోజనం చేకూరుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాజగోపాలపేట సర్పంచ్ చేర్యాల వాణి కృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ కుమ్మరోళ్ల ఐలయ్య, పిడిశెట్టి ప్రభాకర్, శ్యామ్ రెడ్డి, వల్యాద్రి రవీందర్ రెడ్డి, అజయ్, సదానందం, రాజ్ కిరణ్, మహేశ్, వెంకటేశ్, భాను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిపిసిసి జన్మదిన వేడుకలు


-మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో



పోతంగల్ తెలంగాణ పత్రిక మే 24.
పోతంగల్ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాసన మండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..... టిపిసిసి అధ్యక్షులకు నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కాంగ్రెస్ పార్టీ తరపున పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శుల తరపున మండల నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలే ఊపిరిగా ప్రజాసేవలో పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ దూసుకుపోతున్నారని వారు పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల దళిత గిరిజన మైనార్టీ ప్రజల కోసమే ఆయన పనిచేస్తున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ బలోపేతని ఆయన కృషిని మరువలేనిదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు పోతంగల్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సాజీ పటేల్ మాజీ ఎంపీపీ గంధపు పవన్ ఏఎంసి డైరెక్టర్ ఫుల్కంటి సాయిలు మండల నాయకులు గంధపురాజు ధనరాజ్ ఉప సర్పంచ్ గుడ్ సాబ్ మైనార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపుల కేసును ఛేదించిన నార్సింగి పోలీసులు పోలీసులు

రాజేంద్రనగర్ ప్రతినిధి మే 24 తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 19వ తేదీన ఓ మహిళపై అసభ్యంగా ప్రవర్తించిన నిందితుడి పై ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు వేసుకొని నాలుగు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలను చేపట్టి సిసి పోటేజి ఆధారంగా నిందితుడిని అరెస్టు చేశారు. సెక్షన్ 78, 79 కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ అసత్యపు ఆరోపణలు

-కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్


పెద్దపల్లి,ప్రతినిధి మే 24 ( తెలంగాణ పత్రిక )



అభివృద్ధికి మారుపేరు విజయరామణ రావు ఐతే, అక్రమ దందాలకు కేరఫ్ దాసరి మనోహర్ రెడ్డి అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్లో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య పై చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పెద్దపల్లి నియోజకవర్గం అవినీతి, అక్రమాల అడ్డాగా మారిందని ఆరోపించారు. మట్టి, ఇసుక దందాలు విపరీతంగా పెరిగాయని, రైతుల నుంచి వడ్ల కొనుగోళ్ల సమయంలో తరుగు పేరుతో భారీగా దోపిడీ జరిగిందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హయాంలో ప్రజా సమస్యలు పట్టించుకోకుండా అక్రమ వ్యవహారాలకు ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన రోడ్లు, డ్రైనేజీలు నాణ్యత లేకుండా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రజా పలనలో మున్సిపల్ కౌన్సిల్ ఏర్పడిన తర్వాత కేవలం రెండు నెలల్లోనే దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీల మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఉపశమనం కల్పించామని పేర్కొన్నారు. ప్రస్తుతం పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పారదర్శక పాలన అందిస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు రైతు పక్షపాతిగా వ్యవహరిస్తున్నారని, వడ్ల కొనుగోళ్లు ప్రారంభమైన నాటి నుంచి ప్రతి కొనుగోలు కేంద్రాన్ని స్వయంగా సందర్శిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఎక్కడా కటింగ్స్ లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయని, మరో వారం రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని వెల్లడించారు. బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం తప్ప అభివృద్ధిపై మాట్లాడే స్థితిలో లేరని విమర్శించిన సురేష్ గౌడ్ గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై బహిరంగ చర్చకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. దమ్ముంటే బీఆర్ఎస్ నాయకులు ప్రజల ముందుకు వచ్చి చర్చకు సిద్ధపడాలని సవాల్ విసిరారు. ఆధారాలు లేకుండా ఎమ్మెల్యే విజయరమణారావుపై, కాంగ్రెస్ నాయకులపై అసత్య ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలు కూడా వాస్తవాలను గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పంట అవశేషాల దహనంపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలి






-సన్‌ఫ్లవర్ కొనుగోళ్లకు వెంటనే అవసరమైన ఏర్పాట్లు చేయాలి
-గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో ధాన్యం చెల్లింపులు
-మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు 100 శాతం పూర్తి చేయాలి
-ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు

పెద్దపల్లి,ప్రతినిధి మే 24 ( తెలంగాణ పత్రిక )
పంట అవశేషాల దహనంపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ధాన్యం కొనుగోళ్లపై ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాద్ పౌర సరఫరాల సంస్థ కార్యాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షజిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, పాల్గొన్నారు.

-డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,
యాసంగి-2026 ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా విజయవంతంగా నిర్వహించిన పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల మంత్రివర్గం సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని, అధికారులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని డిప్యూటీ సీఎం ప్రశంసించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, కానీ ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పంట అవశేషాలను పొలాల్లో కాల్చకుండా రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. పంట అవశేషాల దహనం వల్ల వాయు కాలుష్యం పెరగడంతో పాటు అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో టామ్‌టామ్ ద్వారా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటువిస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అవగాహన కార్యక్రమాల అనంతరం కూడా పంట అవశేషాలను కాల్చితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు.

-మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ,
మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు 100 శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికంగా ఉండే హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ తరపున అవసరమైన ఖర్చులను రీయింబర్స్‌మెంట్ చేస్తామని తెలిపారు. 100 శాతం పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి అండర్‌టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయాలని మంత్రి పేర్కొన్నారు.

-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ,
మంత్రివర్గం సన్‌ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చూడాలని, వరి కొయ్యలను కాల్చకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని జిల్లా సహకార అధికారి శ్రీ మాల, పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్,జిల్లా మేనేజర్ శ్రీకాంత్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి కాంగ్రెస్లో తలో దారి ఏం లేదురా పిసిసి అధ్యక్షు నీ జన్మదిన వేడుకలు

కామారెడ్డి, మే 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం వేరువేరుగా నిర్వహించడం మరోసారి గ్రూపు లు ఉన్నాయని బహిర్గతం అయింది. పార్టీ ఒకే నియోజకవర్గానికి చెందిన నాయకులు రెండు వేరువేరు కార్యాలయాలలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలతో కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రూప్లు మరోసారి బయటపడ్డాయి. ఒకే పార్టీ, ఒకే నియోజకవర్గానికి చెందిన నాయకులు రెండు వేర్వేరు నియోజకవర్గ కార్యాలయాల్లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షకుడిగా ఏలే మల్లికార్జున్ నియామకమైన తర్వాత కామారెడ్డి పట్టణంలోని జీఆర్ కాలనీలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఇకపై అన్ని కార్యక్రమాలు అక్కడి నుంచి కొనసాగుతాయని స్పష్టం చేశారు. అయితే ఇప్పటి వరకు అనేక కార్యక్రమాలు వేర్వేరుగానే సాగుతూ ఉన్నాయి. వేళ్లపై లెక్కపెట్టే కార్యక్రమాలు మాత్రమే డీసీసీ కార్యాలయంలో జరిగాయి. ప్రస్తుతం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినా వేర్వేరు నియోజకవర్గాల కార్యాలయాల్లో ఏర్పాటు చేయడంతో రెండు కార్యాలయాలు ఉంటాయా అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నివాసం వద్ద ఒకటి, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆఫీసు వద్ద ఒక కార్యాలయం ఏర్పాటు చేశారు. షబ్బీర్ అలీ ఇంటివద్ద కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఐరేని సందీప్, మరొక చోట టీపీసీసీ జనరల్ కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి నాయకత్వంలో జన్మదిన వేడుకలు జరిగాయి.

# ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ





**మిర్యాలగూడ ప్రతినిధి//మే 24:(తెలంగాణ పత్రిక):-**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలం నర్సాపురం గ్రామపంచాయతీ నందు నూతన ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశంలో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లబ్దిదారుల కుటుంబ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులను షాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల సొంత ఇంటికలను నెరవేర్చిన ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు ఎమ్మెల్యే బిఎల్ఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో నిరుపేదల సొంత ఇంటి కలలు నెరవేరుస్తూ వారి కుటుంబాలలో ఆనంధాలు చూస్తుంటే ప్రజా ప్రభుత్వం లో భాగస్వామిని అయినందుకు గర్వంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూనే నిరుపేదల సంక్షేమం కోసం సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక పథకాలను అమలు చేస్తూ పేదల సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తున్నారు అని అన్నారు..ప్రజా ప్రభుత్వానికి పేద ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని అనునిత్యం మీకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్స్, గ్రామ నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రెస్ క్లబ్ కార్యవర్గం ప్రమాణస్వీకార మహోత్సవం

**వేములవాడ,24, తెలంగాణ పత్రిక.**

వేములవాడ పట్టణంలోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో ఆదివారం టీయూడబ్ల్యూజే హెచ్-143 వేములవాడ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ లను వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం భాస్కర్ రెడ్డి తదితరులను సంఘ సభ్యులు గజమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అధ్యక్షుడు కొలిపాక నరసయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘ బలోపేతం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పని చేస్తానని పేర్కొన్నారు. సంఘ అభివృద్ధికి ప్రతి సభ్యుడు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా అధ్యక్షులు కొలిపాక నరసయ్య ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని






ప్రకటించారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాశం భాస్కర్ రెడ్డి, గౌరవ సభ్యులుగా కొత్వాల్ శ్రీనివాస్, జితేందర్ రావు, కట్టెకోల రాంప్రసాద్, నేరెళ్ల కరుణాకర్, ఉపాధ్యక్షులుగా దేవరాజ్, అబ్దుల్ జబ్బార్, విష్ణు, క్యాషియర్‌గా పంపరి నాగరాజు, సంయుక్త కార్యదర్శిగా ఫహద్ పాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జింక శ్రీధర్, చౌటిపల్లి వెంకటేష్, ప్రచార కార్యదర్శులుగా డెబ్బేటి ప్రవీణ్, శ్రీ రామోజీ వేణు, కార్యవర్గ సభ్యులుగా షబ్బీర్, గంగాధర్, బూర్ల ప్రదీప్, సంటి రాజేందర్, పండుగ స్వామి, ఆసిమ్, లక్ష్మీనారాయణ, నవీన్, పి. వేణు, అక్షర న్యూస్ రాము లను నియమించారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు. తమకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా, నూతన అధ్యక్షుడు నర్సయ్యలకు సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పని చేస్తామని పేర్కొన్నారు.

# సెలవు దినాన కూడా యథేచ్ఛగా మట్టి తవ్వకాలు






**-విలాసాగర్ చెరువులో మట్టి మాఫియా ఆగడాలు**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 24, తెలంగాణ పత్రిక**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం విలాసాగర్ చెరువులో ప్రభుత్వ సెలవు దినం అయినప్పటికీ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మట్టి మాఫియా ఆగడాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, కొంతమంది అధికారుల అండదండలతో కాంట్రాక్టర్లు భారీగా అక్రమంగా మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా విస్మరించి రాత్రి వేళల్లో కూడా మట్టి రవాణా కొనసాగుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే తవ్వకాలు జరిగేలా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ సందర్భంగా బోయిన్పల్లి మండల సీపీఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ మాట్లాడుతూ, చెరువుల పరిరక్షణతో పాటు రైతాంగ ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతున్న కాంట్రాక్టర్లపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే మట్టి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం పార్టీ తరఫున విజ్ఞప్తి చేశారు.

# రాజరాజేశ్వర ఆలయ గోశాలకు 150 వరిగడ్డి కట్టల విరాళం

**వేములవాడ, మే 24, తెలంగాణ పత్రిక.**

వేములవాడ రాజన్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం గోశాలకు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గులుకోట గ్రామానికి చెందిన అరిగెల రవి గౌడ్, పోగుల చంద్రయ్య, అరిగెల శ్రీనివాస్‌లు 150 వరిగడ్డి కట్టలను అందజేశారు. ఈ కార్యక్రమం జింక శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగింది. ఆలయ గోశాల నిర్వాహకులు దాతలకు ప్రత్యేక అభివందనలు తెలియజేసి, గోశాల అభివృద్ధికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జింక శ్రీధర్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గులుకోట గ్రామానికి చెందిన అరిగెల రవి గౌడ్, పోగుల చంద్రయ్య, అరిగెల శ్రీనివాస్‌లు రాజరాజేశ్వర దేవాలయ గోశాలకు 150 వరిగడ్డి కట్టలను అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. వరి పంట ద్వారా వచ్చే గడ్డిని వృథా చేయకుండా గోశాలలకు అందించడం మంచి నిర్ణయమని, ఇతర రైతులు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని సూచించారు.



## ఘనంగా టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ జన్మదిన వేడుకలు



**వీణవంక ప్రతినిధి, మే 24(తెలంగాణ పత్రిక ).**

వీణవంక మండల కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ 62వ జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా రఘపాల్ రెడ్డి, ఎండీ సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి లు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ లో కార్యకర్త స్థాయి నుండి నేడు టీపీసీసీ అధ్యక్షులు వరకు ఎదిగిన మహేష్ కుమార్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.మహేష్ కుమార్ ఎన్. స్. యు. ఐ రాష్ట్ర అధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టి విద్యార్థి లోకానికి సేవలు అందించారని, అలాగే కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉన్న నాయకుడు మహేష్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ సందర్భంగా వీణవంక మండల ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు కర్ర భగవాన్ రెడ్డి,గంగాడి తిరుపతి రెడ్డి,సర్పంచ్ అందె శ్రీమతి - కుమార్,ఉప సర్పంచ్ మద్ది మహేష్,జిల్లా కార్యదర్శిలు వావిలీల సత్యనారాయణ, కంకణాల జగదీశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఉమేకలఎల్లారెడ్డి,పానుగంటి మధుకర్, పంజాల సతీష్,చిన్నాల ఐలయ్య, కర్ర తిరుపతి రెడ్డి,డైరెక్టర్ ఎండీ రషీద్, నాయకులు జున్నుతుల మధుకర్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి,బావు రాకేష్, జున్నుతుల మల్లా రెడ్డి, గాజుల శ్రీనివాస్, సమ్మిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బండారి లక్ష్మణ, ఉయ్యాల నాగ రాజు,రాపర్తి రవి ,చేపూరి రాజు, పల్లెర్ల కిరణ్, మోటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

**-నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు**

**-బక్రీద్ ప్రత్యేక చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**

**వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 24 (తెలంగాణ పత్రిక):**





మెదక్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాఫ్టీలో, ప్రైవేట్ వాహనంలో తిరుగుతూ పోలీసు స్టేషన్లు, బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం తూప్రాన్ టోల్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక తనిఖీ కేంద్రాన్ని అదనపు ఎస్పీ ఆకస్మికంగా పరిశీలించారు. చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ విధానం, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, సంబంధిత అనుమతి పత్రాలు, రవాణా ధృవపత్రాలు తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. తనిఖీ చేసిన ప్రతి వాహనం వివరాలను రిజిస్టర్లలో నమోదు చేసి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అక్రమ రవాణా లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో విధులు నిర్వహించే సిబ్బంది ట్రాఫిక్ బ్యాటన్స్, రిఫ్లెక్టివ్ జాకెట్లు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.

## అక్రమ మొరం రవాణాపై పోలీసుల చర్య టిప్పర్ స్వాధీనం, డ్రైవర్ అదుపులోకి

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 24, తెలంగాణ పత్రిక**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల పరిధిలో అక్రమంగా మొరం రవాణా చేస్తున్న టిప్పర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.బోయిన్పల్లి ఎస్సై రమశాంత తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారం సాయంత్రం 6 గంటల సమయంలో వెంకటాకపల్లి స్టేజ్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా టీఎస్ 30 టి 4878 నంబర్ గల టిప్పర్ అనుమతులు లేకుండా అక్రమంగా మొరం రవాణా చేస్తున్నట్లు గుర్తించారు.దీంతో టిప్పర్ వాహనాన్ని స్వాధీనం చేసుకుని, డ్రైవర్ బొజ్జ అఖిల్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై రమశాంత తెలిపారు.అక్రమ మట్టి, మొరం రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## మారుమూల పల్లెల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం - త్రిఫ్ట్ కార్మికుల కుటుంబాలకు వెలుగులు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 24, తెలంగాణ పత్రిక

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలనే లక్ష్యంతో ప్రముఖ సామాజిక వేత్త వేముల మార్కండేయులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా మారుమూల పల్లెల్లో నివసిస్తున్న త్రిఫ్ట్ కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజలకు వివరించి చైతన్యం కల్పిస్తున్నారు. పేద మరియు కార్మిక వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరాలని ఆయన పేర్కొన్నారు. మహిళల స్వయం ఉపాధి, విద్య, ఆరోగ్యం, గృహ వసతి, వృద్ధాప్య పింఛన్లు, రైతు సంక్షేమ పథకాలపై గ్రామస్తులకు వివరాలు అందిస్తూ వారికి దరఖాస్తు ప్రక్రియలో సహకారం అందిస్తున్నారు. ఈ సందర్భంగా వేముల మార్కండేయులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉంటేనే వాటి ప్రయోజనాలు అందరికీ చేరుతాయని అన్నారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో నివసించే కార్మిక కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి సంక్షేమ పథకాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. స్థానిక ప్రజలు కూడా ఈ కార్యక్రమాలను అభినందిస్తూ, తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో వేముల మార్కండేయులు చేస్తున్న సేవలను కొనియాడారు.

## గౌడ సంఘం నూతన అధ్యక్షులు గా కాసారపు ప్రవీణ్ గౌడ్

జగిత్యాల మే 24 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గౌడ సంఘం నూతన అధ్యక్షులు గా కాసారపు ప్రవీణ్ గౌడ్ ఉపాధ్యక్షులు గా కాసారపు తిరుతి గౌడ్ ఎన్నికైనారు.కార్యవర్గ సభ్యులుగా కాసారపు శంకరయ్య గౌడ్, బుర్ర నరేష్ గౌడ్,పొన్నం రాజన్న గౌడ్, బుర్ర వెంకటేష్ గౌడ్, బుర్ర జనార్ధన్ గౌడ్ బుర్ర దేవేందర్ గౌడ్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గా ఎన్నికైన కాసారపు ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ నా పైన నమ్మకంతో గౌడ సంఘం అధ్యక్షులు గా పదవి బాధ్యత లు అప్పగిసున్న తోటి గౌడ పెద్దలకు సంఘం సభ్యులకు యువత కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు గౌడ సంఘం అభివృద్ధి హక్కులకు కృషి చేసానని హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో రాఘవపట్నం గ్రామ సర్పంచ్ శ్రీ కాసారపు భవాని అరవింద్ గౌడ్, మాజీ సర్పంచ్ బుర్ర తిరుపతి గౌడ్, మాజీ ఎంపీటీసీ బుర్ర రాజేందర్ గౌడ్,మెరుగు రవి,గొల్లపల్లి సత్యం గౌడ్,బుర్ర ఆంజనేయులు గౌడ్, బుర్ర మొండయ్య గౌడ్, కాసరపు శ్రీను, కాసరపు అశోక్ పాల్గొన్నారు.

## తల్లాడ లయన్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద బాలికలకు రెండు సైకిల్స్ వితరణ

ఖమ్మం మే 24 ( తెలంగాణ పత్రిక)



తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు రెండు సైకిళ్ళు వితరణ అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ గుడిపల్లి నిత్య, గుడిపల్లి కేతన సిరి ఇద్దరికీ రెండు సైకిల్స్ మన గవర్నర్ రేపాల మదన్ మోహన్ స్పాన్సర్ చేశారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిస్టిక్ జాయింట్ కోఆర్డినేటర్ కర్నాటి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేద మహిళలకు సైకిల్ స్పాన్సర్ చేసిన మన ప్రియతమ గవర్నర్ మదన్మోహన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఎంతో మందికి ఇంకా సహాయం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి, గుడిపల్లి బాలకృష్ణ మొదలగువారు పాల్గొన్నారు.

# ఘనంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు-ఎమ్మెల్యే బిఎల్ఆర్





మాడ్గులపల్లి//నల్గొండ//మే 24:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి నిర్వహించిన మైసమ్మ తల్లి పండుగ వేడుకలో పాల్గొన్న మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలో కలిసి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, మహేష్ కుమార్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. ఆయన నిబద్ధత నాయకత్వ పటిమ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని పేర్కొన్నారు. నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఈ ప్రభుత్వంలో ఆయన పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. భగవంతుడు మహేష్ కుమార్ గౌడ్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు వివిధ విభాగాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# చందానగర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో మెరిసిపోతున్న ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శన






-ప్రముఖ ఆభరణాల సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో ఘన ప్రారంభం

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మే 25,(తెలంగాణ పత్రిక)

చందానగర్‌లో ప్రముఖ ఆభరణాల సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శన ఘనంగా ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయత సాధించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఈ ఆభరణాల చందానగర్ లోని తమ దుకాణంలోని ప్రదర్శనశాలలో వినియోగదారుల కోసం ప్రత్యేకంగా వజ్రాభరణాల ప్రదర్శనను ఏర్పాటు చేసింది. ఈ ప్రదర్శనను ప్రముఖ గాయని జాహ్నవి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో వినియోగదారులు, శ్రేయోభిలాషులు, మరియు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక ప్రదర్శనలో రోజువారీ వినియోగానికి అనువైన నగలు, వివాహ వేడుకల ఆభరణాలు, తక్కువ బరువుతో రూపొందించిన ఆధునిక నమూనాలు, పురుషుల కోసం ప్రత్యేక ఆభరణాల సమాహారం అందుబాటులో ఉంచారు. వినియోగదారులు తమ అభిరుచికి అనుగుణంగా ఆభరణాలను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించారు. ఈ వజ్రాభరణాల ప్రదర్శన ఈ నెల ఇరవై నాలుగో తేదీ నుండి ముప్పై ఒకటో తేదీ వరకు కొనసాగనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. వినియోగదారులకు పారదర్శక ధరలు, ఖచ్చితమైన బరువు వివరాలు, జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలకు పూర్తి విలువ, ప్రభుత్వ ప్రమాణాలతో ధృవీకరించిన స్వచ్ఛమైన బంగారం, అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం నాణ్యత పరీక్షలు నిర్వహించిన వజ్రాభరణాలు, తిరిగి కొనుగోలు హామీ, నాణ్యత పరీక్షించే ప్రత్యేక పరికరాలు వంటి పలు హామీలను సంస్థ అందిస్తున్నట్లు తెలిపారు..

# బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల టాపర్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేత

ఇబ్రహీంపట్నం మే 24 ( తెలంగాణ పత్రిక)



ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలల్లో ప్రతిభ కనబరిచి టాపర్‌లుగా నిలిచిన విద్యార్థులకు బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఆదివారం ఉప్పరిగూడలోని కెఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్‌పూర్‌మెట్ మండలాలు, అలాగే ఇబ్రహీం పట్నం, ఆదిభట్ల, తుర్కయాంజల్, సరూర్నగర్, తుక్కుగూడ, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలల నుంచి టాపర్‌లుగా నిలిచిన ప్రతి విద్యాసంస్థకు చెందిన ముగ్గురు విద్యార్థులను సన్మానించారు.వారికి నగదు బహుమతులతో పాటు తల్లిదండ్రులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ గద్దర్ నర్సిరెడ్డి,వందేమాతరం ఫౌండేషన్ ప్రతినిధి ఎడ్మ మాధవ రెడ్డి,ద మిషన్ ఫౌండర్,ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు హాజరయ్యారు.వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. మోటివేషనల్ స్పీకర్ సేవక్ కుమార్ విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం ఇస్తూ నైతిక విలువలు,సమాజం పట్ల బాధ్యతలను గుర్తుచేశారు. విద్యార్థులు సమాజానికి దిక్సూచిలా నిలవాలని సూచించారు. నల్లగొండ గద్దర్ నర్సిరెడ్డి గంజాయి, డ్రగ్స్ వ్యతిరేకంగా పాటల ద్వారా అవగాహన కల్పించారు.'ద మిషన్' ఫౌండర్ ఏడుకొండలు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకుని క్రమశిక్షణతో కష్టపడితే తల్లిదండ్రుల కలలను నిజం చేయగలరని అన్నారు. బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులే దేశానికి వెన్నెముకలాంటివారని,ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనే శక్తి వారిలో ఉంటుందని పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని, క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గంజాయి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సన్మానం పొందిన విద్యార్థులు తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని, ఉన్నత విద్యాభ్యాసానికి తాను అండగా ఉంటానని బూడిద రామ్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇలాంటి ప్రేరణాత్మక కార్యక్రమాన్ని నిర్వహించి నందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బిఆర్ఆర్ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నాలుగు మండలాలు, నాలుగు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 197 మంది విద్యార్థులకు ఈ కార్యక్రమంలో ప్రోత్సాహకాలు అందజేశారు.

# సంబర పడుతున్న తెలంగాణ ప్రజలు.. తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల పండుగ.. వారికి కూడా డబ్బులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల పండుగ ప్రారంభంకానుంది. రెండో విడతగా రాష్ట్రవ్యాప్తంగా రెండున్నర లక్షల ఇళ్ల మంజూరుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. జూన్ 1న సిర్పూర్ కాగజ్‌నగర్‌లో ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ ప్రారంభం కానుంది. ఒక్కో నియోజకవర్గానికి 2 వేల ఇళ్లు కేటాయించనుండగా.. స్థలాలు ఉన్న లబ్ధిదారులకు రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం అందించనుంది. ఇళ్ల పండుగ షురూ కానుంది.. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు తెలంగాణ సర్కార్ సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా రెండున్నర లక్షల ఇళ్లు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తెలంగాణ సెక్రటేరియేట్‌లో.. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీని జూన్ 1న సిర్పూర్ కాగజ్‌నగర్‌లో ప్రారంభించాలని నిర్ణయించారు. ఈసారి ఒక్కో నియోజకవర్గానికి 2వేల చొప్పున ఇళ్లు కేటాయించనున్నారు. నియోజకవర్గంలో 1,500 మంది స్థలాలున్న వారికి రూ.5 లక్షల చొప్పున మంజూరు చేయనున్నారు. దీంతోపాటు.. తొలి విడతలో నిర్మాణం ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్లలో జూన్ 2వ తేదీ నాటికి దాదాపు లక్ష గృహ ప్రవేశాలు జరగాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. పూరిగుడిసెలు లేని విధంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ పరిధిలో లక్ష ఇళ్లు..అలాగే హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలోని 24 నియోజకవర్గాల పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను కట్టించి ఇవ్వాలని నిర్ణయించారు.



రాష్ట్రవ్యాప్తంగా 14వేల 800 పూరి గుడిసెలు ఉన్నట్లు గుర్తించామని.. రెండో విడతలో వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియా క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం సుమారు 7 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని.. స్థలాలు ఉన్న 18వేల 500 మందికి ఈ నెలాఖరు వరకు ప్రొసీడింగ్స్ ఇస్తామని తెలిపారు.మధ్యలో ఆగిపోయిన ఇళ్లకు డబ్బులు.. దీంతోపాటు.. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించి గోడలు, శ్లాబు దశలో నిలిచిపోయిన వాటిని కూడా పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. పునాదులు పూర్తయి గోడలు, శ్లాబు పడని ఇళ్లకు రూ.3 లక్షలు.. గోడలు పూర్తయి శ్లాబు నిలిచిపోయిన ఇళ్లకు రూ.2 లక్షలు చొప్పున అందించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసేందుకు నియోజకవర్గానికి 500 ఇళ్లకు త్వరలోనే నిధులు కేటాయిస్తామన్నారు

# పాకిస్థాన్‌లో 'మజీద్ బ్రిగేడ్' ఘాతుకం.. జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై ఆత్మాహుతి దాడి.. 24 మంది దుర్మరణం

మే 24 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్ ప్రావిన్స్ రాజధాని క్వెట్టాలో భారీ ఉగ్రవాద దాడి జరిగింది. క్వెట్టా కంటోన్మెంట్ రైల్వే స్టేషన్ సమీపంలోని ఆదివారం (మే 24) చమన్ గేట్ వద్ద జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును లక్ష్యంగా చేసుకుని ఈ దారుణానికి ఒడిగట్టారు. నిషేధిత ఉగ్రవాద సంస్థ బలూచ్ లిబరేషన్ ఆర్మీ (BLA))కి చెందిన మజీద్ బ్రిగేడ్ ఆత్మాహుతి దళానికి ఉగ్రదారుడు ఈ పేలుడుకు పాల్పడ్డాడుపాకిస్థాన్‌లోని బలూచిస్తాన్ ప్రావిన్స్ రాజధాని క్వెట్టాలో భారీ ఉగ్రవాద దాడి జరిగింది. క్వెట్టా కంటోన్మెంట్ రైల్వే స్టేషన్ సమీపంలోని ఆదివారం (మే 24) చమన్ గేట్ వద్ద జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును లక్ష్యంగా చేసుకుని ఈ దారుణానికి ఒడిగట్టారు. నిషేధిత ఉగ్రవాద సంస్థ బలూచ్ లిబరేషన్ ఆర్మీ (BLA)కి చెందిన మజీద్ బ్రిగేడ్ ఆత్మాహుతి దళానికి ఉగ్రదారుడు ఈ పేలుడుకు పాల్పడ్డాడు. ఈ శక్తివంతమైన బాంబు పేలుడు ధాటికి రైలులోని ఒక బోగీ పూర్తిగా ధ్వంసమైంది. ఈ దాడిలో కనీసం 24 మంది ప్రాణాలు కోల్పోగా, 70 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఎక్కువ మంది సైనిక సిబ్బంది ఉన్నట్లు సమాచారంసైనిక సిబ్బందిని తరలిస్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు చమన్ గేట్ సమీపానికి చేరుకోగానే, ట్రాక్‌ల పక్కన వేచి ఉన్న ఆత్మాహుతి దళసభ్యుడు తనకు తాను పేల్చేసుకున్నాడు. ఈ పేలుడు ఎంత తీవ్రంగా ఉందంటే, చుట్టుపక్కల ప్రాంతాల్లోని ఇళ్లు, వాహనాలు సైతం దెబ్బతిన్నాయి. పేలుడు శబ్దానికి క్వెట్టా నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.



ప్రమాద స్థలంలో దట్టమైన పొగ కమ్ముకోవడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారుఘటన జరిగిన వెంటనే పోలీసులు, రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగాయి. స్థానికుల సహాయంతో గాయపడిన వారిని క్వెట్టాలోని సమీప ఆసుపత్రులకు తరలించారు. క్షతగాత్రులలో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని, చుట్టుపక్కల గాలింపు చర్యలు చేపట్టాయి. ప్రావిన్స్ వ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించారు. ఈ దాడికి తామే బాధ్యులమని BLA ప్రతినిధి జియాండ్ బలూచ్ అధికారిక ప్రకటనలో తెలిపాడు. గరిష్ట నష్టం కలిగించేలా ముందస్తు ప్రణాళికతోనే ఈ సమయాన్ని ఎంచుకున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. కాగా, పాకిస్తాన్ రైల్వే మంత్రి.. ఈ పిరికిపంద దాడిని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దాడులు దేశ జాతీయ సంకల్పాన్ని, ఉగ్రవాద నిర్మూలన ధైర్యాన్ని బలహీనపరచలేవని స్పష్టం చేశారు. పేలుడుకు సంబంధించిన పూర్తి ఆధారాలను సేకరించేందుకు దర్యాప్తు సంస్థలు ముమ్మరంగా శ్రమిస్తున్నాయి.

# పంట వ్యర్ధాలకు నిప్పు.. రైతు కుటుంబం బలి.. ఇలాంటి పనులు అస్సలు చేయొద్దు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

పంట వ్యర్ధాలను కాల్చితే నష్టం... కలియదున్నితే మేలని అధికారులు మొత్తుకుంటున్నా ఏమాత్రం పట్టించుకోని రైతులు, చివరకు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. పొలంలో వరికొయ్యలను తగులబెడుతూ ప్రమాదవశాత్తూ ఆ మండల్లోనే పడి రైతు సజీవ దహనం కాగా.. పొగతో ఊపిరాడక ఆయన భార్య కూడా ప్రాణాలు కోల్పోయిన ఘటన భూపాలపల్లి జిల్లా రేపాకపల్లెలో చోటుచేసుకుంది. నిప్పుతో చెలగాటం ప్రాణ సంకటం అని.. మీడియా, పోలీసులు, ప్రభుత్వం ఎంత చెపుతున్నా కొందరు రైతులు ఆలకించడం లేదు.. వాళ్ళ అమాయకత్వమో- మూర్ఖత్వమో.. ఏమో కానీ.. చివరకు ఊహించని విషాదంగా మారుతుంది.. పంట వ్యర్ధాలకు పెట్టిన నిప్పు ప్రాణాలు మింగేస్తుంది. తాజాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఊహించని మహా విషాదం జరిగింది. వరికొయ్యలకు పెట్టిన మంటల్లో పడి ఓ రైతు సజీవదహనం అయ్యాడు. తన భర్త ప్రాణాలు కాపాడే ప్రయత్నంలో ఆ రైతు బార్య కూడా అదే మంటల్లో పడి స్పృహతప్పి పడిపోయింది.. ఆస్పత్రికి తరలించిగా చికిత్స పొందుతూ మృతి చెందింది. వరికొయ్యల మంటలు భార్యాభర్తలను బలితీసుకున్న ఈ ఘటన.. మాటలకు అందని మహా విషాదంగా మిగిలింది. పిల్లలందరినీ ఒక ఇంటివాళ్లను చేశాం.. ఇక మా బాధ్యత తీరిపోయింది" అని చెప్పుకునే వయసులో ఆ రైతు దంపతులను ఊహించని





మృత్యువు వెంటాడింది.. ఈ విషాద సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రేపాకపల్లె గ్రామంలో జరిగింది..ఇదే గ్రామానికి చెందిన చాగర్ల చంద్రమౌళి(60), భాగ్య(55) దంపతులకు వ్యవసాయమే జీవనాధారం. వీటికి ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకును ఉన్నారు., ముగ్గురికీ పెళ్లిళ్లు చేసి బాధ్యత తీరింది అనుకున్నారు.. భార్యభర్తలు పొలం పనులు చేసుకుంటున్నారు. శనివారం పొలంలో వరి కొయ్యకాళ్ళు, వరిగడ్డి తగలబెట్టేందుకు ఇద్దరూ చేనుకు వెళ్లారు. గడ్డికి నిప్పు పెట్టగానే ఒక్కసారిగా గాలికి మంటలు విస్తరించాయి. ఆ మంటలు పక్కనే వున్న పొలంలోకి వ్యాపిస్తున్నాయి.. ఈ క్రమంలో మంటలు ఆర్పేందుకు వెళ్లిన చంద్రమౌళి అదే మంటల్లో చిక్కుకుని అక్కడికక్కడే సజీవ దహనమయ్యాడుకళ్లెదుటే తన భర్త మంటల్లో కాలిపోతుంటే భాగ్యమ్మ గుండెలు బాదుకుంది. అతన్ని బయటకు లాగేందుకు వెళ్లి ఆమె కూడా తీవ్రంగా కాలిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లింది.. కేకలు విన్న చుట్టుపక్కల రైతులు పరుగున వచ్చి మంటలు ఆర్పి భాగ్యను ఆసుపత్రికి తరలించారు.. కానీ ఫలితం దక్కలేదు..చికిత్స పొందుతూ ఆమె కూడా కన్ను మూసింది.

# చదువుతోనే చక్కటి జీవితంజగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్



జగిత్యాల మే 24 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

చదువుతోనే సమాజంలో గుర్తింపు, చక్కటి జీవితం లభిస్తుందని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ అన్నారు పట్టణంలోని ఎల్ ఎల్ గార్డెన్స్ లో జరిగిన గౌడ ప్రొఫెషనల్ అండ్ అఫీషియల్స్ అసోసియేషన్ (గోప) జగిత్యాల జిల్లా కమిటీ నిర్వహించిన ప్రతిభ పురస్కారాల అవార్డ్స్ మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు పేద విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత విద్య, సౌకర్యాలు అందిస్తుందన్నారు. మంచిగా చదువుకుంటే ఉన్నతంగా ఎదగవచ్చని సూచించారు కుల పెద్దలు తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని కోరారు ఉన్నత చదువులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం పలు సౌకర్యాలు కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. గౌడ పేద విద్యార్థులకు గోప అండగా అండగా ఉంటుందని గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ తెలిపారు . గౌడ విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలనే సంకల్పంతో ప్రతిభా పురస్కార ప్రధాన మహోత్సవం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. చదువు ఒక్కటే ఆత్మవిశ్వాసం పెంచుతుందన్నారు. ప్రపంచంలో నిలబెడుతుందన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ప్రేరణ కలిగించారు ఇష్టపడి చదవాలని చదువుతూనే భవిత ఉందని చెప్పారు తల వంచి పుస్తకం చదివితే తల ఎత్తుకునేలా చేస్తుందని చదువు విలువను చాటారు పట్టుదలతో సబ్జెక్టు నైపుణ్యాలు అన్ని భాషలపై పట్టు సాధించాలి పట్టు సాధిస్తే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని విజేతలుగా నిలుస్తారని ఆయన పేర్కొన్నారు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గోల్కొండ రాజు వారసులమని ఆయన స్ఫూర్తితో రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదలతో విద్యార్థులు చక్కగా చదువుకోవాలని చెప్పారు ఒక ఆడపిల్ల ఇంట చదివితే ఆ ఇంటికి వెలుగు వస్తుందని ఆ కుటుంబమే ఎదుగుతుందని అన్నారు చదువుకునే పేద పిల్లలకు గోపా తోడుండి ఆర్థికంగా ఆదుకుంటుందని చదువు ఎవరు ఆపవద్దని ఉన్నత చదువులు తప్పకుండా చదవాలని వక్తలు ఆకాంక్షించారు. అనంతరం పదవ తరగతి ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరంలో 90 శాతం మార్కులు పైగా సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు అవార్డులు అందజేశారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి 5000 వేల నగదు బహుమతి ప్రోత్సాహకంగా అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గోపా కమిటీ జగిత్యాల జిల్లా కమిటీ తో పాటు కోరుట్ల మెట్పల్లి రాయికల్ మల్యాల పెగడపల్లి మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు గోప సభలో ప్రవీణ్ కళా బృందం పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# 52 రోజుల స్పెషల్ డ్రైవ్.. హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ సీజ్, 154 మంది అరెస్ట్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

హైదరాబాద్ శివార్లలో డ్రగ్స్ మాఫియాపై సైబరాబాద్ పోలీసులు భారీ డ్రైవ్ నిర్వహించి రూ.3.69 కోట్ల విలువైన మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. 61 కేసులు నమోదు చేసి 154 మందిని అరెస్ట్ చేశారు. గంజాయి, మెతాంఫెటమైన్, హషీష్ ఆయిల్‌తో పాటు గంజాయి చాక్లెట్లు కూడా పట్టుబడ్డాయిహైదరాబాద్ శివార్లలో డ్రగ్స్ మాఫియాపై సైబరాబాద్ పోలీసులు భారీ స్థాయిలో ఉక్కుపాదం మోపారు. గత 52 రోజులుగా కొనసాగిన ప్రత్యేక డ్రైవ్‌లో రూ.3.69 కోట్ల విలువైన మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకుని 154 మందిని అరెస్ట్ చేశారు. ఏప్రిల్ 1 నుంచి మే 22 వరకు ఎన్డీపీఎస్ చట్టం కింద మొత్తం 61 కేసులు నమోదు చేశారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ ఆపరేషన్స్ టీమ్, లా అండ్ ఆర్డర్ పోలీసులు సంయుక్తంగా ఈ ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. డ్రగ్స్ రవాణా, సరఫరాపై నిఘా పెంచి వరుస దాడులు చేపట్టారు. ఈ డ్రైవ్‌లో అత్యధికంగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 42 కేసుల్లో 559 కిలోలకుపైగా గంజాయిని పట్టుకుని 108 మందిని అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.2.79 కోట్లుగా అధికారులు తెలిపారుద. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో పక్కా ప్రణాళికతో డ్రగ్స్ సరఫరా జరుగుతున్నట్లు గుర్తించినట్లు సమాచారం. ఇక గంజాయి కలిపిన చాక్లెట్లు కూడా మార్కెట్‌లోకి వస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. రెండు కేసుల్లో గంజాయి మిశ్రమంతో తయారు చేసిన చాక్లెట్లను స్వాధీనం చేసుకుని నలుగురిని అరెస్ట్ చేశారు.అలాగే సింథటిక్ డ్రగ్స్‌పై కూడా పోలీసులు దృష్టి సారించారు. రెండు కేసుల్లో 317 గ్రాముల మెతాంఫెటమైన్‌ను పట్టుకుని ఆరుగురిని అరెస్ట్ చేశారు. మరో ఐదు కేసుల్లో హషీష్ ఆయిల్ స్వాధీనం చేసుకుని 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ విక్రేతలతో పాటు వినియోగదారులపై కూడా చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. డ్రగ్స్ వినియోగిస్తున్న వారిపై 10 కేసులు నమోదు చేసి పలువురిని అరెస్ట్ చేశారు. సైబరాబాద్ పోలీసులు ప్రజలకు కూడా విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసినా, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

తెలంగాణ పత్రిక



# ‘పెద్ది’ ఈవెంట్‌లో జాన్వీ కపూర్ మెరుపులు..

# రాయల్ లుక్‌లో అదరగొట్టిన బ్యూటీ

- ‘పెద్ది’ సినిమా మ్యూజిక్ లాంఛ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన జాన్వీ కపూర్
- ప్రముఖ డిజైనర్ అనామికా ఖన్నా రూపొందించిన డీప్ పర్పుల్ లెహెంగాలో మెరుపులు
- సంప్రదాయ ఆభరణాలతో ఆధునిక యువరాణిలా కనిపించిన బ్యూటీ
- పెళ్లిళ్ల సీజన్‌లో వధువులకు సరికొత్త ఫ్యాషన్ ఐకాన్‌గా మారిన జాన్వీ స్టైల్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం ‘పెద్ది’ ప్రమోషన్లు వేగం పుంజుకున్నాయి. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో శనివారం రాత్రి ఈ చిత్ర మ్యూజిక్ లాంఛ్ ఈవెంట్‌ను చిత్రబృందం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి హీరో రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానాతో పాటు హాజరైన కథానాయిక జాన్వీ కపూర్, తన అద్భుతమైన ఫ్యాషన్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. ముఖ్యంగా ఆమె ధరించిన లెహెంగా, ఈ సీజన్‌లో పెళ్లి చేసుకోబోయే వధువులకు ఒక అద్భుతమైన ఎంపికగా నిలుస్తుందని ఫ్యాషన్ వర్గాలు ప్రశంసిస్తున్నాయి. ఈ వేడుక కోసం జాన్వీ కపూర్, ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ అనామికా ఖన్నా రూపొందించిన ముదురు వంగ పువ్వు రంగు (డీప్ పర్పుల్) లెహెంగా సెట్‌లో రాజకుమారిలా మెరిసిపోయారు. స్టైలిస్ట్ మేగన్ కాన్సెసియో పర్యవేక్షణలో, సంప్రదాయ భారతీయ హస్తకళను ఆధునిక డిజైన్‌తో మిళితం చేసి, ఒక ‘ఆధునిక భారతీయ యువరాణి’ రూపాన్ని ఆవిష్కరించారు. ఈ లెహెంగా సెట్‌లోని క్రాప్డ్ బ్లౌజ్ జాన్వీ అందాన్ని మరింత పెంచింది. రౌండ్ నెక్‌లైన్, హాఫ్ స్లీవ్స్‌తో ఉన్న ఈ బ్లౌజ్‌పై సున్నితమైన సీక్విన్‌లు, క్లిష్టమైన జరీ ఎంబ్రాయిడరీ, చిన్న తెల్లని పూసలతో చేసిన అలంకరణ అద్భుతంగా ఉంది. ఈ డిజైన్ ఆమె మిడ్‌రిఫ్‌ను హైలైట్ చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీనికి జతగా, అదే రంగులో ఉన్న హై-వెయిస్టెడ్ ఏ-లైన్ లెహెంగా స్కర్ట్‌పై సంప్రదాయ గోల్డ్ జరీ వర్క్ చూపరులను కట్టిపడేసింది. ఇక, ఒక భుజంపై పిన్ చేసి, నడుము వద్దకు అందంగా చుట్టిన పల్చటి షిఫాన్ దుపట్టా ఆమె లుక్‌కు సంపూర్ణతను తెచ్చిపెట్టింది. కేవలం దుస్తులే కాదు, ఆమె ధరించిన ఆభరణాలు కూడా ప్రత్యేకంగా నిలిచాయి. ‘మహేష్ నోతన్‌దాస్’ జ్యువెలరీ నుంచి ఎంచుకున్న భారీ గోల్డ్ నెక్ పీస్, దానికి వేలాడుతున్న ముత్యాలు రాయల్ లుక్‌ను ఇచ్చాయి. బ్లౌజ్‌పై పొరలుగా అమర్చిన ముత్యాల బ్రూచ్‌లు, చెవులకు అలంకరించిన భారీ జుంకాలు, వాటికి అనుసంధానంగా ఉన్న కణ్ ఫూల్ (ఇయర్ కఫ్), చేతులకు ధరించిన హాథ్ ఫూల్ (హ్యాండ్ హార్నెస్), భారీ స్టేట్‌మెంట్ రింగ్... ఇలా ప్రతి ఆభరణం ఆమెను ఒక ఆధునిక యువరాణిలా మార్చేసింది. సౌరవ్ రాయ్, విధి పెరీరా తీర్చిదిద్దిన సంప్రదాయ జడ, మధ్యలో పాపిడితో నీట్‌గా కనిపించింది. ఇక మేకప్ విషయానికొస్తే, గోల్డ్ షిమ్మరింగ్ ఐషాడో, స్మడ్జ్ బ్లాక్ ఐలైనర్, నుదుట చిన్న వంగ పువ్వు రంగు బొట్టుతో ఆమె ముఖం ప్రకాశవంతంగా కనిపించింది. మొత్తం మీద, గ్లామర్‌తో కూడిన ఈ సంప్రదాయ లుక్‌లో జాన్వీ కపూర్ పెళ్లిళ్ల సీజన్‌లో జరిగే వేడుకలకు సరికొత్త ఫ్యాషన్ ఐకాన్‌గా నిలిచారు. కాగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ‘పెద్ది’ చిత్రానికి ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## కూతురితో కలిసి ఆ సినిమా చూస్తే కన్నీళ్లు ఆపుకోవడం చాలా కష్టం:

# ప్రియాంకా చోప్రా భర్త నిక్ జోనస్



ప్రముఖ పాప్ సింగర్, నటి ప్రియాంకా చోప్రా భర్త నిక్ జోనస్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. ఒకానొక డిస్నీ సినిమా చూస్తున్నప్పుడు తాను తీవ్రమైన భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకుంటానని ఆయన వెల్లడించారు. మరీ ముఖ్యంగా తన నాలుగేళ్ల కుమార్తె మాలతితో కలిసి ఆ సినిమా చూస్తున్నప్పుడు ఈ అనుభూతి మరింత ప్రత్యేకంగా ఉంటుందని తెలిపారు. ఇటీవల న్యూయార్క్‌లో తన కొత్త చిత్రం ‘పవర్ బల్లాడ్’ ప్రమోషన్ల కోసం నిర్వహించిన ఒక ప్యానెల్ డిస్కషన్‌లో నిక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సహనటుడు పాల్ రడ్, దర్శకుడు జాన్ కార్నీ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా హోస్ట్ అడిగిన ఒక ప్రశ్నకు నిక్ సమాధానమిస్తూ.. “నన్ను భావోద్వేగానికి గురిచేసే సినిమా ఏదైనా ఉందా అంటే అది ‘ది లయన్ కింగ్’. ఈ రోజుల్లో ఆ సినిమాను నా కూతురితో కలిసి చూస్తున్నాను. చిన్నప్పుడు నా వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దిన కథలను ఇప్పుడు తనతో పంచుకోవడం చాలా ప్రత్యేకమైన అనుభూతినిస్తోంది” అని అన్నారు. ‘పీపుల్’ మ్యాగజైన్ ఈ వివరాలను తన కథనంలో ప్రచురించింది. అంతేకాకుండా తాను నటించిన ‘పవర్ బల్లాడ్’ చిత్రంలో తండ్రీకూతుళ్ల మధ్య ఉండే కొన్ని సన్నివేశాలు కూడా తనను బాగా కదిలించాయని నిక్ తెలిపారు. విమానాల్లో ప్రయాణిస్తున్నప్పుడు సినిమాలు చూస్తూ కూడా తరచుగా ఏడుస్తానని ఆయన సరదాగా వ్యాఖ్యానించారు. నిక్ జోనస్, ప్రియాంక చోప్రా దంపతులకు 2022లో కుమార్తె మాలతి జన్మించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే.. ఇటీవల ప్రియాంక చోప్రా కూడా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ తమ కుమార్తె పెంపకం గురించి కొన్ని విషయాలు పంచుకున్నారు. “మాలతి ఎదుగుతున్న కొద్దీ, తనకంటూ కొంత ప్రైవసీ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. వీలైనంత వరకు తనకంటూ ఒక సాధారణ జీవితాన్ని అందించాలనుకుంటున్నాం. అదే సమయంలో ప్రజలు తన గురించి ఆసక్తిగా ఉంటారనే విషయం కూడా తనకు తెలియాలి. కానీ, దానివల్ల ఆమె భయపడకూడదు. తనకు ఎంపిక చేసుకునే స్వేచ్ఛ ఉండాలి” అని ప్రియాంక వివరించారు. ఈ సెలబ్రిటీ జంట తమ కుమార్తెకు మంచి పెంపకాన్ని అందిస్తూ, వ్యక్తిగత, వృత్తిగత జీవితాలను సమన్వయం చేసుకుంటున్న తీరు పలువురిని ఆకట్టుకుంటోంది.

# రామ్ చరణ్ మాస్ స్టెప్పులు కేక..

# వచ్చేసిన ‘హల్లల్లల్లో’ వీడియో సాంగ్!

- ‘పెద్ది’ మూవీ నుంచి ఐటెం సాంగ్ ‘హల్లల్లల్లో’ విడుదల
- సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారిన ఫుల్ వీడియో సాంగ్
- రామ్ చరణ్ స్టెప్పులు, రస్టిక్ లుక్‌కు ఫ్యాన్స్ ఫిదా
- ఆకట్టుకుంటున్న రామ్ చరణ్, జాన్వీ కపూర్ కెమిస్ట్రీ




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ‘పెద్ది’ సినిమా నుంచి ఐటెం సాంగ్ విడుదలై సోషల్ మీడియాను ఓ ఊపు ఊపేస్తోంది. ‘హల్లల్లల్లో’ అంటూ సాగే ఈ పాట పూర్తి వీడియోను చిత్ర బృందం తాజాగా విడుదల చేసింది. గత రెండు రోజులుగా ప్రోమోతోనే అంచనాలు పెంచిన ఈ పాట, ఇప్పుడు ఫుల్ వీడియోతో అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. విడుదలైన కొద్దిసేపటికే ఈ పాట యూట్యూబ్‌తో పాటు ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ట్రెండింగ్‌లోకి దూసుకెళ్లింది. “హల్లల్లల్లో... బావ చీర చొక్కా చిక్కడిపోవాలో...” అంటూ అనంత్ శ్రీరామ్ అందించిన సాహిత్యం యువతను ఆకట్టుకుంటోంది. గాయని రక్షిత సురేష్ తన గాత్రంతో పాటకు ప్రత్యేకమైన ఫీల్ తీసుకురాగా, జానీ మాస్టర్ కొరియోగ్రఫీ మరోసారి మ్యాజిక్ చేసింది. ఈ పాటలో రామ్ చరణ్ తనదైన స్టైలిష్ మాస్ స్టెప్పులు, రా అండ్ రస్టిక్ లుక్‌తో అదరగొట్టారు. ముఖ్యంగా రామ్ చరణ్, జాన్వీ కపూర్ మధ్య కెమిస్ట్రీ పాటకు ప్రధాన బలంగా నిలిచింది. నిన్న రాత్రి భోపాల్‌లో జరిగిన ‘పెద్ది కీ ఆవాజ్’ ఈవెంట్‌లో ఈ పాట ఆడియో వెర్షన్‌ను మాత్రమే విడుదల చేశారు. అప్పటి నుంచి పూర్తి వీడియో కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న అభిమానులకు ఈ విడుదల ఓ సర్‌ప్రైజ్‌గా మారింది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, రెండు పాటలతో సినిమాపై భారీ అంచనాలు నెలకొనగా, ‘హల్లల్లల్లో’ పాట ఆ అంచనాలను మరింత పెంచింది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143